జనరాజకీయం కోసం...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి-2 సంచిక - 5 పక్షపత్రిక మార్చి 1-15, 2011




## శాసనసభలో కిరాతక పర్వం








సిద్ధిపేటలో నిరసన తెలియజేస్తున్న లోక్‌సత్తా నాయకులు



మెదక్ జిల్లా అధ్యక్షుడు టి. శ్రీనివాస్‌పై జరిగిన దాడి దృశ్యాలు



మెదక్ జిల్లా అధ్యక్షుడు టి. శ్రీనివాస్‌పై జరిగిన దాడి దృశ్యాలు



గుంటూరు జిల్లా పిడుగురాళ్ళలో జరిగిన అవినీతి వ్యతిరేక దినోత్సవం



అనంతపురం లో గాంధీ వర్ధంతి సందర్భంగా...




అనంతపురం జిల్లాలో జరిగిన అవినీతి వ్యతిరేకదినం

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 2 సంచిక - 5 పక్షపత్రిక మార్చి 1-15, 2011

## లోపలి పేజీల్లో...

శాసన సభలో కిరాతక పర్వం..................... 5
ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.............. 10
- జయప్రకాష్ నారాయణ్
తెరాస కు ఇది తగునా.............................. 12
- డి. అరుణ
పోలీసు కాల్పులపై నిజనిర్ధారణ................... 14
పాత మూసలోనే కొత్త బడ్జెట్...................... 15
- డి.వి.వి.యస్. వర్మ
ముందుచూపు లేని కేంద్ర బడ్జెట్................ 22
- జయప్రకాష్ నారాయణ్
జాతీయ, రాష్ట్ర ఆర్థిక సర్వేలు
(2010-11 ముఖ్యాంశాలు)...................... 24
బుడుగు వెంకటరమణ ఇక లేరు.............. 27
వ్యవసాయ ఉత్పత్తుల 'ఈ' వ్యాపారం........... 28
మహిళా దినోత్సవం శతవార్షికోత్సవం....... 29
జేపీ పై దాడి - వెల్లువెత్తిన నిరసనలు........... 30
ఇంకా ..... సంస్మరణలూ..... గేయాలు....

**సంపాదకవర్గం**

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

సంపాదక వర్గం
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

# అసెంబ్లీలో చర్చించండి అనిశ్చితి తొలగించండి

రాష్ట్రంలో అనిశ్చితస్థితి ఏర్పడింది. రాష్ట్ర భవిష్యత్తు గాలిలో వేలాడుతున్నది. ఒకపక్క ప్రత్యేక రాష్ట్రం కావాలనే వారు ఉద్యమాల మీద ఉద్యమాలు సాగిస్తున్నారు. మరోపక్క సమైక్యత కోరేవారు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటూ ప్రతి ఉద్యమాలు చేస్తున్నారు. ఈ ఉద్యమాలకు తోడుగా రాష్ట్రం ఏదో సమస్య మీద నిత్య ఆందోళనలకు నిలయం అయింది. పరిపాలన స్తంభించింది. ఆర్థికాభివృద్ధి మందగించింది. రైతులతో సహా అన్ని వర్గాల ప్రజలు ఇక్కట్లపాలౌతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే శ్రేయస్కరం కాదు. రాష్ట్రం దివాళా తీస్తే తర్వాత అన్ని ప్రాంతాల ప్రజలే దానిని భరించాల్సి వస్తుంది. సమస్యలు పెరగడం, మరింత జటిలం కావడం తప్ప ఒరిగేదేమీ వుండదు. అందుచేత తక్షణమే అనిశ్చిత పరిస్థితిని తొలగించాల్సి వుంది. రాష్ట్ర సమైక్యత లేదా విభజనలపై ఏదో ఒక ఆమోద కరమైన మార్గాన్ని తక్షణమే రూపొందించుకోవాలి.

పెద్ద ఎత్తున విభజన ఉద్యమం, మరోపక్క సమైక్యతా నినాదాల నేపథ్యంలో శ్రీకృష్ణ కమిటీ వచ్చింది. ఒక సంవత్సరంలో అది నివేదిక ఇచ్చింది. దీనిపై కేంద్రం ఒక నిర్ణయం తీసుకోవాలంటే కమిటీ సూచించిన మార్గాలలో దేనికో ఒక దానికి రాజకీయ పార్టీలు రాజీపడాలి. దానికోసం ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొని ఏదో ఒక మార్గానికి రావాలి. కానీ రాజకీయ పార్టీలు అలాంటి విజ్ఞతని ప్రదర్శించే స్థితిలో లేవు. ప్రధాన పార్టీలు రెండు ప్రాంతాలవారీగా చీలిపోయి వున్నాయి. వాటిని ఏకతాటిపైకి తెచ్చే స్థితిలో ఆ పార్టీల నాయకత్వాలు లేవు. అందుచేత దీనిని పరిష్కరించే బాధ్యత తమ చేతులలో లేదని ప్రతిపక్ష పార్టీలు, అందరూ కలిసి వస్తే

తేల్చేస్తామని అధికార పక్షం రెండూ తప్పించుకునే ధోరణిలోనే వ్యవహరిస్తున్నాయి. ఇక తమ ఇంటినే చక్కబెట్టుకోలేని వాళ్లు రాష్ట్రాన్ని చక్కబెడతారన్న నమ్మకం ప్రజలకు పోయింది.

ఈ పరిస్థితులలో చట్టసభ తన కర్తవ్యాన్ని నిర్వహించాల్సి వుంది. అంతిమంగా ప్రజాభిప్రాయానికి ప్రాతినిధ్యం వహించే సభ రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన ఈ సమస్యపై చర్చించలేక పోవడం కంటే దురదృష్టం మరొకటి వుండదు. ప్రజాస్వామ్యంలో ప్రతి సమస్య మీద మంచి ప్రమాణాల బహిరంగ చర్చ ఎంత అవసరమో అలాగే వాటి పరిష్కారానికి చట్టసభలలో చర్చ అంత అవసరం. ప్రజాస్వామ్యంలో సమస్యల తీవ్రతని వెలుగులోకి తేవడానికి ఉద్యమాలు, నిరసనలు వుంటాయి కానీ పరిష్కారం వీధులలో దొరకదు. అంతిమంగా చర్చలద్వారా, ఆమోదయోగ్యమైన పద్ధతి ద్వారానే అవి పరిష్కారమౌతాయి. ఇంతకు మించి మరో మార్గం ప్రజాస్వామ్యంలో లేదు, వుండదు. అందుచేత కొందరు అందోళనలకీ, మరి కొందరు దాటవేతకు దిగి ఈ సమస్యను రావణాసురుడి కాష్టంలా కొనసాగనిస్తే మరింత హాని జరుగుతుంది.

ఇప్పుడు చొరవ తీసుకోవలసింది పాలక పక్షం. ప్రజలు అధికారం ఇచ్చిన పక్షం నుండి పరిష్కారాలను ఆశిస్తారు. అందుచేత పాలకపక్షం చొరవ తీసుకోవాలి. పోతే ఇది పార్టీల మధ్య రాజకీయ సంఘర్షణ కాదు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన సమస్య. దీని నుండి రాజకీయ లబ్ది పొందాలనుకొని ఎత్తుకు పై ఎత్తులు వేసే కుతంత్రాలకు రాష్ట్ర భవిష్యత్తుని బలిచెయ్యడం తగదు. అందుచేత అనిశ్చితి తొలగించడానికి అసెంబ్లీలో తక్షణం చర్చ జరగాలి. ఈ చర్చ కేవలం వాద ప్రతివాదాల చర్చ కాకుండా పరిష్కారం కోసం జరగాలి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రయోజనాలను, మనోభావాలను పరిగణనలోకి తీసుకునేదిగా సాగాలి. శ్రీకృష్ణ కమిటీ సూచించిన ఆరు మార్గాలలో దేనికో ఒక దానికి లేదా మరో కొత్త పరిష్కారానికి సభలోని సభ్యులు కనుగొనడానికి తగిన విజ్ఞతను వినియోగించాలి. ఎవరి పట్టుదలలలో వారుంటే పరిష్కారాలు దొరకవు– ఇచ్చిపుచ్చుకునే దోరణితో, రాష్ట్ర విభజనతో సహా ఏదో ఒక రాజీ పరిష్కారానికి చట్టసభ చర్చలు దారితీయాలి. రాష్ట్రంలో ఈ అనిశ్చితి కొనసాగడం అనర్థదాయకం. దీనిని తక్షణం తొలగించడం ప్రజాప్రతినిధుల ప్రథమ కర్తవ్యం.

**మీరూ రాయండి :** లోక్‌సత్తా టైమ్స్ మీ పత్రిక. పత్రికలో మీకు నచ్చినవీ, నచ్చనివీ, కోరుకుంటున్నవీ... ఏవైనా మాకు ప్రతినెలా 5వ, 20వ తేదీల్లోగా తెలియజేయండి. కొత్త రాజకీయానికి ప్రజల్ని కేంద్రబిందువుగా తీర్చిదిద్దేందుకు ఈ పత్రికను ఉపయోగించుకోండి.

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పక్షపత్రిక ఎటువంటి భావజాలంతో వెలువడుతుందో మీ అందరికీ తెలుసు, ఇందుకు అనుగుణమైన రచనల్ని ఎవరైనా నేరుగా పత్రిక చిరునామాకు పంపవచ్చు.


### లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | కలర్ |
|---|---|---|
| 1/8 పేజీ (వి కార్డు) | రూ॥ 1000 | రూ॥ 1500 |
| 1/4 పేజీ | రూ॥ 2000 | రూ॥ 3000 |
| సగం పేజీ | రూ॥ 4000 | రూ॥ 6000 |
| పూర్తి పేజీ | రూ॥ 8000 | రూ॥ 12000 |
| సెంటర్ స్ప్రెడ్ | రూ॥ 12000 | రూ॥ 18000 |
| బ్యాక్‌పేజి | - | రూ॥ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | రూ॥ 15000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | రూ॥ 12000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.
- దయచేసి మీ ప్రకటనలు ప్రతినెలా 5వ, 20వ తేదీల్లోగా పంపించగలరు.
- ప్రకటన రుసుము ముందుగానే చెల్లించగలరు


### మీ ఫీడ్‌బ్యాక్ పంపవలసిన చిరునామా


ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,
ఇం. నం. *5-10-180/ఎ&ఎ1*, బ్యాండ్‌లేన్స్
హిల్‌ఫోర్ట్ రోడ్, హైదరాబాద్ - *500 004*
ఫోన్: *040-2323 1818*
loksattatimeslsp@gmail.com


### లోక్‌సత్తా టైమ్స్ చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. లోక్‌సత్తా టైమ్స్ అభిమానులకు, పార్టీ సభ్యులకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తుంది. మీ దగ్గరలోని లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యాలయాలను గాని, హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయాన్ని గాని సంప్రదించగలరు. ఫోన్: *040-2323 1818.*

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: *62007167836* ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ- మెయిల్ చెయ్యవచ్చు.

విడి ప్రతి : రు. *10*
ఏడాది చందా : రు. *200*
మూడేళ్ళ చందా : రు. *500*


బుక్ & కవర్ డిజైన్ : **సునీత ఆరిమిల్లి**
డి.టి.పి : **టి. జ్యోతి**
ఫొటోలు : **ఎన్. సంజీవ్ కుమార్**

అది ఫిబ్రవరి17, 2011. రాష్ట్ర శాసనసభలో కీచక పర్వం సాగిన రోజు ..రాజ్యాంగ విలువలకి విలువలూడ్చిన రోజు. చట్టసభ గౌరవాన్ని మంట గలిపినరోజు, శాసనసభ చరిత్రలో ఇది చీకటిరోజు.

కనీస సభామర్యాదను పాటించకుండా గవర్నర్ పై దాడి చేశారు. మాట్లాడుతున్న మైకుల్ని విరిచేశారు. ప్రసంగం కాపీలను చించేశారు. గవర్నరు కుర్చీని తన్నేశారు..... ఇది సభలోపల జరిగిన కిష్కింధకాండ. సభ వెలువల మీడియా పాయింట్ దగ్గర మరో ఆటవిక దౌర్జన్యకాండ... ఎంత కవ్వించినా మాట జారని వ్యక్తిమీద ...భావప్రకటనా స్వేచ్ఛకీ, ప్రజాస్వామ్య విలువలకీ నిలువుటద్దంలాంటి వ్యక్తి మీద, రాష్ట్రంలో, దేశంలో గొప్ప ప్రజాస్వామ్యవాదిగా అత్యున్నత గౌరవాభిమానాలు పొందుతున్న వ్యక్తి అయిన డా॥ జయప్రకాష్ నారాయణ్‌పై అసెంబ్లీ ఛత్ర ఛాయల కింద, మహాత్మా గాంధీ ప్రత్యక్ష సాక్షిగా పరమకిరాతంగా దాడిచేశారు.

కొట్టండ్రా... అంటూ బూతుల కారుకూతలు కూశారు. చేతివాటం ప్రదర్శించారు. అడ్డుకున్న వయోవృద్ధులు పాలడుగు వెంకట్రావు గారినీ వారు విడిచిపెట్టలేదు. రాష్ట్ర ప్రజలంతా ఈ దుశ్చర్యను లైవ్‌లో చూస్తూ సాక్షులయ్యారు.



### ఫిబ్రవరి 17 – ప్రజాస్వామ్యానికి 'బ్లాక్ డే'

# మన శాసనసభలో కిరాతక పర్వం




ఆంధ్రప్రదేశ్‌ను కొంతకాలంగా రావణకాష్ఠంలా మార్చిన రాష్ట్ర విభజన సమస్యపై అధికార పార్టీ కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం ఒక నిర్ణయం తీసుకునే సత్తా లేకుండా అసలు ఆ సమస్యే లేదన్నట్టు వ్యవహరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర శాసనసభ 2011-12 బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 17, 2011న ప్రారంభమయ్యాయి. ఎలాగోలా సమావేశాలు జరగకుండా ఉంటే సమస్యలపై జవాబు చెప్పాల్సిన పనిలేకుండా తప్పించుకోవచ్చని అధికార పార్టీ ఒకవైపున, సభలో బలమైన వాదనలు చేసే శక్తి ఎలాగూ లేదు కాబట్టి సభ బైట రచ్చ చేస్తే మీడియా ప్రచారం లభిస్తుంది, అది చాలు అని ప్రతిపక్షం మరోవైపున అనుకుని ఆ దిశగా రెడీ అయిపోయాయి. అందుకే ఒక యుద్ధవాతావరణం అసెంబ్లీ లోపల, చుట్టుపక్కల నెలకొంది. గతంలో బీహార్‌లో ఇలా ఉండేదని ఎగతాళి చేస్తూ కథలు కథలుగా చెప్పుకున్న తెలుగువారికి అక్కడి నేతల ఆటవిక

వ్యవహారశైలిని తలదన్నే రీతిలో ఉన్న ఘటనల్ని తమ రాష్ట్రంలో కూడా చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. చట్టసభలో సభ్యునిగా తన బాధ్యతల్ని రాగద్వేషాలకతీతంగా చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని భారత రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేసినందుకు లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ తన కర్తవ్యనిర్వహణలో భాగంగా అలాంటి వాతావరణంలో ఫిబ్రవరి 17న శాసనసభకు బయల్దేరారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాట చెబుతూ రెండుగా చీలిన ఒక ప్రధాన రాజకీయ పార్టీ సభ్యుల బృందం నినాదాలతో హోరెత్తిస్తూ అసెంబ్లీ ద్వారం వద్ద ప్రదర్శన చేస్తున్నారు. సాటి శాసనసభ్యుడు, సైద్ధాంతిక బలమున్న ఒక సీరియస్ జాతీయపార్టీ అధ్యక్షుడు అయిన జేపీకి దారి ఇవ్వాలన్న కనీస సభ్యత కూడా ఆ బృందానికి లేకపోయింది. అయినా వారిని ఏమాత్రం కదిలించకుండా, తోపులాటలకు ఆస్కారం లేకుండా బారికేడ్లను ఆసరాగా పట్టుకుని ఉన్న కాస్త సందులో నుంచే ప్రదర్శకులను దాటుకుని ఓ సాధారణ పౌరునిలాగే జేపీ ముందుకెళ్లారు. సభలోకి రావటానికి ఆ సభలోని సభ్యులే బాధ్యతారహితంగా అడ్డుగా నిలిచినా జేపీ పెదవివిప్పలేదు, సర్దుకుపోయారు. ఇక సభాపర్వం మొదలైంది.

గవర్నర్ ప్రసంగం ప్రారంభం కాగానే కొంతమంది శాసనసభ్యులు పోడియం వద్దకు దూసుకొచ్చి పత్రాల్ని లాక్కునేందుకు ప్రయత్నించారు. గవర్నర్ కుర్చీని కూలదోశారు. మరికొందరు గవర్నర్ ప్రసంగప్రతిని చించి ఆయన మీదకు విసిరేశారు. మార్షల్స్ సాయంతో గవర్నర్ హడావుడిగా, ఆందోళన చెందుతూనే 14 నిమిషాల్లో తన ప్రసంగాన్ని ముగించారు. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ చరిత్రలో ఎన్నడూ జరగని ఈ ఘటన జేపీని కలచివేసింది. రాజకీయాన్ని ప్రక్షాళన చేసేందుకు వచ్చి, ప్రపంచ స్థాయి భారతదేశ నిర్మాణాన్నే ఎజెండాగా లోక్‌సత్తాను ప్రారంభించి, భారత రాజ్యాంగాన్నే పార్టీ రాజ్యాంగంగా మలచుకుని ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్న జేపీ... ఆ ఘటనల్ని సహించలేకపోయారు. **వ్యక్తికన్నా పార్టీ మిన్న, పార్టీ కన్నా దేశప్రయోజనాలు మిన్న అని నిర్భయంగా ప్రకటించే పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న జేపీ మౌనప్రేక్షక పాత్ర వహించలేకపోయారు.** బైట జరిగిన అరాచకాన్ని పట్టించుకోకపోయినా సభలో ఆ తీరుగా జరగటాన్ని ఆయన సమర్థించలేకపోయారు. అందుకే సభ వాయిదా పడగానే అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్దకు వచ్చారు. తన ఆవేదనను, ఆక్రోశాన్ని మీడియా ద్వారా ప్రజలకు తెలియచేశారు. రాజ్యాంగ హననాన్ని ఆపలేకపోయినందుకు క్షమాపణ చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులకు క్షమాపణ చెప్పారు.

***"13వ శాసనసభలో నేను రెండోసారి కన్నీళ్లు పెట్టేంత పరిస్థితి వచ్చింది. ఒకసారి ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతూ సొసైటీల చట్టాన్ని చేసినప్పుడు రాజ్యాంగ హననాన్ని ఆపలేకపోతున్నానని కన్నీళ్లు పెట్టుకున్నాను. ఈరోజు అంతకుమించి... సభలో ఎందుకున్నానా అని సిగ్గుపడుతున్నాను. చట్టసభలను ప్రజలు ఎన్నుకున్నది ఇందుకోసం కాదు. ప్రజలు పన్నులు కడుతోంది ఇందుకోసం కాదు. వారి ఓటును అవమానిస్తున్నాం. రాజ్యాంగాన్ని ఖననం చేస్తున్నాం. ప్రజల పన్నుల డబ్బును వృధా చేస్తున్నాం. దేశంలో చట్టబద్ధ పాలన చేసే హక్కు మనకు లేదని రుజువు చేసుకుంటున్నాం"*** అని జేపీ గద్గద స్వరంతో అన్నారు. భారతీయులకు స్వాతంత్ర్యం ఇస్తే కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతాల పేరుతో తన్నుకు చస్తారు, వీళ్లకు స్వాతంత్ర్యం ఎందుకు అని అప్పట్లో బ్రిటన్ ప్రధాని చర్చిల్ అన్నమాటల్ని తొలితరం నేతలు తిప్పికొట్టగా, నేటితరం నేతలు వాస్తవమని రుజువు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈదేశంలో మనకు సొంతంగా పరిపాలించే ధైర్యంగానీ, నాయకత్వంగానీ లేవన్నారు. ఇక్కడ రాజ్యాంగం లేదు. ఇక్కడ ఉంది ప్రజాపరిపాలన కాదు. ప్రజల పేరుతో పెత్తందారుల పాలన సాగుతోందన్నారు. ఇదేతీరుగా రాజ్యాంగం విఫలమైతే రాష్ట్రపతి పాలన వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేలుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జేపీపై దాడి

జేపీ మాట్లాడుతుండగానే టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, కల్వకుంట్ల విద్యాసాగరరావు, టి. హరీష్ రావు, ఈటెల రాజేందర్, కొప్పుల ఈశ్వర్, ఏనుగు రవీందర్ రెడ్డి మీడియా పాయింట్ వద్దకు చేరారు. 'జైహింద్' చెప్పి జేపీ మీడియా పాయింట్ నుంచి పక్కకు రాగానే ఆయన్ను చుట్టుముట్టి రాయటానికి వీల్లేని భాషలో తిడుతూ భౌతికదాడికి దిగారు. తెలంగాణ వాదానికి తామే గొప్ప నాయకులమని ప్రజల ముందు చెప్పుకోవటానికి రెండు పార్టీలకు చెందిన ఆ శాసనసభ్యులు జేపీపై దాడికి చేయిచేయి కలిపారు. ఇది స్వార్థ, వారసత్వ రాజకీయాల కోసం ప్రజాగ్రహం పేరుతో కొందరు నేతలు దుండగుల మాదిరి చేసిన దుశ్చర్య తప్ప ఆ ఘటనతో ప్రజలకు ఎలాంటి సంబంధం

సీనియర్ నేత పాలడుగునూ వదిలిపెట్టలేదు ...






**లాక్కున్నారు ... చించుతున్నారు .. దూకుతున్నారు .. మొత్తానికి శాసనసభ గౌరవాన్ని మంటగలుపుతున్నారు.**

లేదు. మెజారిటీ ప్రజలు శాంతియుతంగానే, అవకాశం వచ్చినప్పుడు ఓటు ద్వారానే తమ భావాల్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు, విలువలకు, భారత రాజ్యాంగానికి ప్రతీక అయిన జేపీపై దాడిని అక్కడే ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత పాలడుగు వెంకట్రావు చూసి సహించలేకపోయారు. వయోభారం, ఆరోగ్య సమస్యల్ని లెక్కచేయకుండా వచ్చి జేపీకి కవచంలా నిలిచేందుకు ప్రయత్నించారు. జేపీపై పడుతున్న దెబ్బలు కొన్ని ఆయన మీద కూడా పడ్డాయి. శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల తర్వాత అంత విలువైన ఫోర్త్ఎస్టేట్‌గా పిలువబడే మీడియా సాక్షిగా, ప్రజాస్వామ్యంలో ప్రభువులైన ప్రజలు ప్రత్యక్ష ప్రసారాల్ని టీవీల్లో చూస్తుండగానే ప్రజాస్వామ్యానికి పీఠమైన శాసనసభ ఆవరణలో ఈ దాడి జరిగింది. ప్రత్యక్ష సాక్షులైన మీడియా, పాలడుగు వెంకట్రావు, ప్రసారాలు చూస్తున్న ప్రజలు ఆ ఘటనపై చెప్పిన వివరాలివి:

అంతా ఒక పథకం ప్రకారమే జరిగింది. జేపీపై మొదట దెబ్బవేసింది తెలుగుదేశం ఎమ్మెల్యేనే. ఆ తర్వాత టి. హరీష్‌రావు, కల్వకుంట్ల తారక రామారావు అసభ్య పదజాలాన్ని ఉపయోగించారు. 'నిన్ను చంపాలనుకుంటున్నాం' అంటూ తీవ్రపదజాలంతో దూషించారు. తెలంగాణకు లోక్‌సత్తా వ్యతిరేకం కాదని, ఆ లక్ష్యం కోసం చేసే పోరాటం రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, సామరస్యంగా సాగాలన్నదే లోక్‌సత్తా వాదన అని, **గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ ప్రస్తావన లేకపోతే నిరసన వ్యక్తం చేసే తీరును మాత్రమే జేపీ ప్రశ్నిస్తున్నారు తప్ప నిరసన తెలియచేసే హక్కును కాదని గుర్తించేందుకు వారు ఇష్టపడలేదు.** ఏదోరకరకంగా విద్వేషాన్ని పెంచి తాము హీరోలుగా చెలామణి కావాలన్న ధోరణితో ఉద్రేకంతో ఊగిపోతూ 'కొట్టండ్రా (తలదించుకోవాల్సిన పదం)... కొట్టండి వాణ్ణి' అని దారుణమైన మాటలతో తిట్టారు. కేటీఆర్ ఆ మాటల్ని మీడియా మైకుల ముందే అన్నారు. తెలంగాణ ద్రోహి అని నిష్కారణంగా నిందించారు. మరోపక్క ఎమ్మెల్యే విద్యాసాగరరావు జేపీని చుట్టుముట్టారు. జేపీ మీదకు వస్తున్న వారిని వారించేందుకు పాలడుగు వెంకట్రావు ప్రయత్నం చేసినా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినలేదు. ఆ తోపులాటలో ఒక బయటివ్యక్తి .. ఈటెల రాజేందర్ కారు డ్రైవర్ మల్లేష్ జేపీపై దాడి చేసి కొట్టారు. ఈ సమయంలో ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అక్కడే ఉన్నారు. మరోపక్క నుంచి ఎమ్మెల్యే విద్యాసాగరరావు కూడా జేపీని తలపై కొట్టారు. కొందరు కొడుతుండగా, మిగిలినవారు అందుకు ప్రేరేపించారు. ఈలోగా మీడియా కూడా అక్కడకు చేరుకోవటంతో తోపులాట పెరిగింది. ఇంతలో సమీపంలో ఉన్న అసెంబ్లీ భద్రతా సిబ్బంది వచ్చి జేపీకి రక్షణ కల్పించి అక్కడ్నుంచి అసెంబ్లీ వైపునకు పంపించేశారు.

**లోక్‌సత్తా తెలంగాణకు వ్యతిరేకం కాదు, పార్టీ వైఖరి మొదట్నుంచీ సుస్పష్టం. అయినా ఎందుకీ దాడి అంటే తెలంగాణ పేరు చెప్పి స్వార్థప్రయోజనాలు సాధించుకునేందుకే.**

లోక్‌సత్తా పార్టీ ఏనాడూ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడకపోయినా, వ్యవహరించకపోయినా వ్యతిరేకమన్నట్టు చిత్రీకరించటం వెనక రాజకీయ స్వార్థ ప్రయోజనాలున్నాయని ఇంతకు ముందే చెప్పిన మాటలకు కొంత వివరణ అవసరం. తెలంగాణపై లోక్‌సత్తా హేతుబద్ధ విధానాన్ని, కార్యాచరణను సవివరంగా ప్రజలకు తెలియాల్సి ఉంది. **తెలంగాణ మార్గమా? లక్ష్యమా? రాజ్యాంగబద్ధంగా, వ్యవస్థల్ని గౌరవిస్తూ, చట్టబద్ధంగా పోరాటాలు చేస్తారా? లేక ఉన్న వ్యవస్థల్ని నాశనం చేస్తూ రాజ్యాంగాన్ని కాలరాస్తూ చేస్తారా? అనే ప్రశ్నల్ని మాత్రమే లోక్‌సత్తా లేవనెత్తింది. అందరి ప్రయోజనాలనూ సమన్వయం చేయటం రాజకీయం మౌలికకర్తవ్యమని ఆయా పార్టీలు విస్మరించటాన్ని మాత్రమే లోక్‌సత్తా తప్పుపట్టింది.** 21వ శతాబ్దంలో 19వ శతాబ్దపు రాజకీయాలు చేస్తూ, కులం, మతం, ప్రాంతం, భాష పేరుతో ఉద్రేకాలను రెచ్చగొడుతూ వాటిని విప్లవంగా మభ్యపెట్టే మిణుగురు పురుగు మేధావుల తీరును మాత్రమే లోక్‌సత్తా

నిలదీసింది తప్ప ఏనాడూ ప్రజల ఆకాంక్షల్ని, వారి పోరాటాన్ని అడ్డుకోలేదు. అనేక భాషలు, సంస్కృతిసంప్రదాయాలు ఉన్న భారతదేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే రాజకీయపంథా మరీ ప్రమాదకరమని హెచ్చరిం చింది. రాజ్యాంగపరిధిలో తెలంగాణ సాధన కోసం పోరాడటంలో ఎటువంటి తప్పూ లేదని పార్టీ తొలినుంచీ చెబుతూ వస్తోంది. **రాజకీయం కుళ్లిపోయింది కాబట్టే దాన్ని మరింత మంచి రాజకీ యంతో ప్రక్షాళన చేసి ఉన్నత వ్యాసంగంగా తీర్చిదిద్దేందుకు లోక్‌సత్తా పోరాడుతోంది తప్ప హింస, ఉన్మాదాలతో ప్రజల్ని రెచ్చగొట్టి ఉన్న రాజకీయాన్ని నాశనం చేసి ఎలాగోలా తన లక్ష్యాల్ని సాధించుకోవాలని ఏనాడూ ప్రయత్నించలేదు.** అందుకే వ్యవస్థలు పతనమైనప్పుడు వాటిని మరింత పటిష్టం చేయటమే విరుగుడు తప్ప ఉన్నవాటిని నాశనం చేయటం సరికాదని చెప్పింది. పోరాటపంథాను, ఆ పంథాలో పేదలు, అభివృద్ధి... సమిధలు కావటాన్ని మాత్రమే పార్టీ ప్రశ్నించింది తప్ప తెలంగాణ డిమాండ్‌ను కాదని నిశితంగా పరిశీలిస్తే అర్థమవుతుంది.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు వల్ల ఉపద్రవమేమీ రాదు, అదే సమయంలో దాని వల్ల అద్భుతాలు కూడా జరగవు అని పార్టీ మొదట్నుంచీ విస్పష్టమైన హేతుబద్ధ విధానాన్ని అనుసరిస్తోంది. హేతుబద్ధంగా, సామరస్యంగా రాష్ట్రం ఏర్పాటుకు ప్రయత్నిం చాలని, అందుకోసం అందరూ కలిసికూర్చుని మాట్లాడు కోవటమే మార్గమని, ద్వేషాల్ని, హింసని ప్రేరేపించి వ్యవస్థల్ని నాశనం చేసే ప్రయత్నం వద్దని పదేపదే చెబుతూ వచ్చింది. అందుకే రాష్ట్రం ఏర్పడితే మీకేంటి సమస్యని సీమాంధ్రలో విద్యార్థులను... రాష్ట్రం ఏర్పాటు సర్వరోగనివారిణి ఎలా అవుతుందని తెలంగాణ లోని యువతను, వివిధ వర్గాలను జేపీ తన పర్యటనల్లో ప్రశ్నిం చారు. ప్రత్యేక రాష్ట్రం, సమైక్యాంధ్ర పేరుతో రాష్ట్రం అల్లకల్లోలంగా మారినా ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, తెలుగుదేశం గాలికొదిలేసి శ్రీకృష్ణ కమిటీ జపం చేస్తూ కూర్చున్నా లోక్‌సత్తా ఒక రాజకీయ పార్టీగా తన మౌలిక కర్తవ్యాన్ని విస్మరించలేదు. రెండు ప్రాంతాలలో ఉద్రేకాల్ని చల్లార్చి, రెండు ప్రాంతాల ప్రయోజ నాలనూ సమన్వయం చేస్తూ ఒక పరిష్కారాన్ని సాధించేందుకు ప్రయత్నించిన ఏకైక పార్టీ లోక్‌సత్తా. ఇందులో భాగంగా పార్టీ బృందాలు కూడా రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించాయి. **తెలంగాణ, సమైక్యాంధ్ర ఉద్యమాల్లో నేతల పిల్లలు బాగానే ఉన్నారు, ఖరీదైన విద్యాసంస్థల్లో చదువుకుంటున్నారు, మీ చదువును పాడుచేసుకుని బలిపశువులు కావద్దని విద్యార్థులకు, యువతకు లోక్‌సత్తా తొలినుంచీ విజ్ఞప్తి చేస్తోంది.** ఈ ఉద్యమాల్లో బలిదానాలు చేసినవారంతా పేద విద్యార్థులేనని, ఆత్మహత్యలను ప్రేరేపించేలా ఉద్రేకపూరిత, సానుభూతిపూరిత ప్రకటనల్ని ఇచ్చి బలిదానాల్ని ఇంకా పెంచవద్దని అందుకే లోక్‌సత్తా అనేకసార్లు విజ్ఞప్తి చేసింది. అలాగే మా ఎజెండాయే అందరూ ఆచరించాలి అని లోక్‌సత్తా ఏనాడూ ఏ పార్టీనీ ఒత్తిడి చేయలేదు. ఇతర పార్టీల, పౌరసమాజ సంస్థల సహకారం కావాలంటే బలమైన వాదనతో, సామరస్యపూర్వకంగా ఒప్పించి సాధించుకునే ప్రయత్నం చేస్తూ వచ్చింది. ప్రజాస్వామ్యమంటే భాగస్వాములందరూ చర్చల ద్వారా ఇచ్చిపుచ్చుకుంటూ సమస్యల్ని పరిష్కరించుకోవటం తప్ప ఒకరు ఓడిపోవటం మరొకరు గెలవటం కాదని తన ఆచరణలో చూపుతూ వచ్చింది... ఈ బాధ్యతాయుత తీరును వక్రభాష్యాలతో, తప్పుడు విమర్శలతో పక్కదోవ పట్టించి ప్రజల్లో ఉద్రేకాలను పెంచాలని, లోక్‌సత్తాపై బురద జల్లాలని కొందరు స్వార్థపూరిత నేతలు ప్రయత్నించారు.

*ప్రజాస్వామ్యం ఖూనీ .. నిస్సహాయంగా గవర్నర్*



## తెలంగాణ ప్రజల అసలైన సమస్యలపై లోక్‌సత్తా పోరాటం కనిపించటం లేదా?

తెలంగాణ సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోని నేతలు లోక్‌సత్తా ఆ ప్రాంత సమస్యలపై ఏ పోరాటం చేయలేదని ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. 14 (ఎఫ్) తొలగింపునకు తీర్మానం సాధించటంతోపాటు తెలంగాణ జిల్లాల సాగునీరుకు ఉపయోగపడే ఎల్లంపల్లి నీటిని కాకుండా కృష్ణా మూడోదశ ద్వారా మాత్రమే హైదరాబాద్‌కు మంచినీటి సౌకర్యం తేవాలని, కృష్ణా జలాల్ని కేవలం తెలంగాణ, రాయలసీమకే వినియోగించాలని, సహజ వనరుల పరిరక్షణ, విద్య, ఆరోగ్యం, ఉపాధి నైపుణ్యాలతో తెలంగాణ యువతకు ఉపాధి, అధికారాల్ని వికేంద్రీకరించి జిల్లా నుంచి గ్రామస్థాయి వరకూ పాలనను అందించాలని పోరాడు తున్నది ఒక్క లోక్‌సత్తా మాత్రమే. మెదక్ జిల్లా సిద్దిపేటలో పత్తి

మార్కెట్‌యార్డ్ ఆరునెలలుగా మూతపడితే నేతలెవ్వరూ పట్టించు కోకపోతే, రైతు ఐక్యతా యాత్ర సమయంలో జేపీ జోక్యం చేసుకుని యార్డ్‌ని తెరిపించారు. పత్తి ఎగుమతుల కోసం లోక్‌సత్తా చేసిన పోరాటం వల్లే ఈవేళ తెలంగాణలోని పత్తిరైతులకు క్వింటాలుకు రూ.7,000 వరకూ ధర లభించింది. నవాబుపేటలో కూలీలు దొరక్క వరి పంట తగలబెట్టుకున్న కంకర మల్లేశం అనే రైతు విషాదాన్ని జేపీ అసెంబ్లీ దృష్టికి తేవటంతోపాటు పార్టీ తరఫున ఆర్థికసాయం కూడా అందచేశారు. **పెత్తందారీ తెలంగాణ కోసం, వారసత్వ రాజకీయాల తెలంగాణ కోసం కల్లోలం సృష్టిస్తున్నవారికి జన తెలంగాణ కోసం లోక్‌సత్తా చేస్తున్న పోరాటం కంటగింపుగా మారింది.**

## రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచిన అన్ని వర్గాల, ప్రాంతాల ప్రజలు, పౌరసమాజం, నేతలు

### ఫిబ్రవరి 18న 'ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ దినం'

సుమారు 35 ఏళ్ల తన ప్రజాజీవితంలో ప్రజాసంక్షేమం కోసం అసాధారణ కృషి చేసి, జేగీయమాన విజయాలు సాధించి జనం చేతికి అధికారాన్నిచ్చేందుకు, పుట్టుకతో వివక్ష లేకుండా ప్రతి బిడ్డా ఎదిగే అవకాశాలు అందించేందుకు రాష్ట్రాలకు, దేశాలకు కూడా అతీతంగా యావత్ భారతదేశంలో అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి జయప్రకాష్ నారాయణ్‌పై దాడిని స్వార్థ రాజకీయ ప్రయోజనం ఆశిస్తున్న కొద్దిమంది తప్ప ఎవరూ సహించలేకపోయారు. తెలంగాణ, కోస్తా, రాయలసీమ తేడా లేకుండా ఖండించారు. అనేకమంది కన్నీరు ఆపుకోలేకపోయారు. వందలాదిమంది జేపీని ప్రత్యక్షంగా కలిసి తమ ఆవేదనను వెలి బుచ్చగా, జాతీయస్థాయి నుంచి రాష్ట్రంలో గ్రామస్థాయి వరకు అనేకమంది పౌరప్రముఖులు, లక్షలాది సాధారణ ప్రజలు, యువత తమ స్పందనను ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యక్తం చేశారు. జేపీ మీద దాడి ఒక వ్యక్తి మీద దాడి అని ఆ నేతలు భ్రమపడ్డారు. జేపీకున్న బలం, దేశవిదేశాల్లో ఆయనకున్న ప్రజాదరణ, ఆరాధనా భావం ఆయన భావజాలంలో, నైతిక రాజకీయంలో ఉంది తప్ప ఆయన ఔన్నత్యం వ్యక్తిగతమైనది కాదని వారు గుర్తించలేక పోయారు. జేపీ భావజాలం అసంఖ్యాక గళాల నుంచి, కోణాల నుంచి పోరాడుతుందని అర్థంచేసుకోలేకపోయారు.

జేపీపై దాడికి నిరసనగా అనేకచోట్ల విద్యార్థులు, యువత, వివిధ వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చిన నిరసన వ్యక్తం చేశారు. పార్టీ వర్గాలు అన్నిచోట్లా నిరసన ప్రదర్శనలు చేశాయి. అయితే ఎక్కడా చేతల్లోనేకాదు, మాటల్లో కూడా హింసకు పాల్పడవద్దని లోక్‌సత్తా పదేపదే విజ్ఞప్తి చేసింది. జేపీపై దాడి ప్రాంతాలకు, పార్టీలకు సంబంధించిన అంశం కాదని, ఇది వ్యవస్థపై దాడి అని లోక్‌సత్తా పార్టీ స్పష్టంచేసింది. అందుకే ఫిబ్రవరి 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ దినంగా పాటిం చాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపును అందుకుని ఇతర రాష్ట్రాల్లో, అమెరికాలోని ఐదు నగరాల్లో కూడా కార్యక్రమాలు జరిగాయి. హైదరాబాద్‌లో లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో అన్ని పార్టీల నేతలు, పౌరసమాజ సంస్థల ప్రముఖులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, తెలంగాణ వాదులు పాల్గొని ముక్తకంఠంతో దాడిని ఖండించారు. సమావేశంలో ప్రత్య క్షంగా పాల్గొనలేని ప్రముఖులు పలువురు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ సదస్సుకు తమ సంఘీభావ సందేశాన్ని పంపారు.

### కన్నుకు కన్ను పరిష్కారం కాదు
### ప్రజలు మౌనం వీడి బాధ్యత తీసుకోవాలి

తనపై దాడి తర్వాత పరామర్శిస్తున్నవారిలో ధైర్యాన్ని నింపుతూ, ఆలోచనను పెంచుతూ జేపీ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. మనసులో ఎంత బాధ ఉన్నా ఆ ఘటనను ప్రజల్లో మంచి రాజకీయం అవసరాన్ని గుర్తించేలా ఆలోచనను పెంచేం దుకు ఒక అవకాశంగా మాత్రమే వినియోగించాలని పార్టీ వర్గా లకు స్పష్టంచేశారు. సీనియర్ నేతలతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. తన మీద దాడి చేసిన వారెవరో తనకు తెలియదని, శాసనసభలో మీడియా సమక్షంలో కోట్లాదిమంది చూస్తుండగా జరిగిన ఈ దాడి మీద తాను వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయటం తన ఆత్మగౌరవానికే భంగమని జేపీ వ్యాఖ్యానించారు. ఈ ఘటన మీద ఏ చర్యలు తీసుకోవాలో శాసనసభాపతి, ఇతర పెద్దల విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కన్నుకు కన్నే పరిష్కార మనుకుంటే లోకమంతా చీకటిగా మారుతుందని, మాటల్లో, చేతల్లో ఎక్కడా హింసకు తావులేకుండా నిరసనలు వ్యక్తంచేయాలని, రాజ కీయాన్ని మార్చేందుకు బాధ్యత తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "చెడ్డవారి దుర్మార్గంకన్నా మంచివారి మౌనం ప్రమాద కరం. కాబట్టి మౌనం వీడండి, బాధ్యత తీసుకోండి, వ్యవస్థను మార్చేందుకు మీ వంతు బాధ్యత తీసుకోండి" అని జయప్రకాష్ నారాయణ్ ఇచ్చిన పిలుపును అందుకోవటమే ఈ ఘటనపై ప్రజల నిర్మాణాత్మక స్పందన అవుతుంది. ■

*If India loses, who wins?*
*If India wins, who loses?*

# ప్రజాస్వామ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకునేందుకు శాంతియుతంగా అన్నివర్గాలూ కదలాలి: జేపీ

**జయప్రకాష్ నారాయణ్ స్పందన స్థూలంగా...**

"ఈవేళ రాష్ట్ర శాసనసభ ఆవరణలో ప్రజాస్వామ్యాన్ని, వ్యక్తి స్వేచ్ఛను, రాజ్యాంగ విలువల్ని ప్రేమించే ప్రతి వ్యక్తికీ బాధకలిగించే సంఘటనలు జరిగాయి. రాజ్యాంగ పవిత్రత, ప్రజాస్వామ్యం నడవాల్సిన తీరు గురించి గుండె లోతుల్లోనుంచి తాను చెప్పిన తర్వాత జరిగిన బాధాకరమైన సంఘటన తర్వాత సానుభూతిని తెలిపిన అసెంబ్లీ ఉపసభాపతి, శాసనమండలి ఛైర్మన్, రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు, ఇతర పార్టీల నేతలకు, ప్రత్యక్షంగా సానుభూతి తెలిపిన వందలాది మందికి, రాష్ట్రవ్యాప్తంగా స్పందిస్తున్న లక్షలాది మంది ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా. శరీరానికి తగిలిన బాధ చాలా చిన్నది. కానీ ఈ దేశం ఏమైపోతోంది అనే బాధ ఎక్కువగా ఉంది. ఈ బాధను తెలియచేస్తూ పంచుకుంటున్నవారందరికీ ధన్యవాదాలు. వయసును, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా తన మీద దాడిని అడ్డుకున్న పెద్దలు పాలడుగు వెంకట్రావుగారికి కృతజ్ఞతలు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. పతనమవుతున్న ప్రజాస్వామ్యం గురించి అందరూ మేలుకోవాల్సిన సమయమిది. ప్రజాస్వామ్యం అంటే ఉన్నత ప్రమాణాల చర్చ, అందరి ప్రయోజనాలనూ రాజ్యాంగ పరిధిలో సమన్వయం చేయటం. శాంతియుతంగా, సామరస్యంగా రాజ్యాంగబద్ధ సంస్థల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవటం, మధ్యే మార్గానికి రావటం. ఒకవేళ అభిప్రాయాలలో తేడా ఉంటే ఇతరులకుండే హక్కులను గుర్తించటం, ఇతరుల చిత్తశుద్ధిని గౌరవించటం చేయాలి. కేవలం ఎన్నికల వల్ల, ప్రభుత్వాల వల్ల ప్రజాస్వామ్యం నిలవదు. అది ఒక సంకేతం మాత్రమే. నిజమైన ప్రజాస్వామ్యం అంటే ఎలాంటి చర్యలు, అభిప్రాయ భేదాలు పరిష్కరించుకోవటం. హింసకు తావులేని రీతిలో ఇతరుల అభిప్రాయాలను గౌరవిస్తూ ప్రజాస్వామ్యాన్ని పెంపొందించటం అన్నది కీలకం. అందుకే ఈ దాడిని వ్యక్తి మీద దాడిగా భావించటం లేదు. అందుకే నేను ఏరకమైన ఫిర్యాదు ఎవరికీ చేయలేదు, చేయటం లేదు. శాసనసభలో ఎలాంటి ఘటనలు జరిగాయో బేరీజు వేసుకుని, ప్రజాస్వామ్య పరిరక్షణకు, చట్టసభ సజావుగా జరిగేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకునే శక్తి సభాపతికి ఉందనే విశ్వాసం నాకుంది. ఆయన విజ్ఞతకే ఈ ఘటనల్ని వదిలేస్తున్నాను.

రాష్ట్రంలోని చాలామంది కోపంతో, ఆవేదనతో సందేశాలు పంపుతున్నారు. కొందరు కన్నీరు పెడుతున్నారు. తప్పు జరిగినప్పుడు, ప్రజాస్వామ్య హక్కులకు భంగం వాటిల్లినప్పుడు నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంది. ఇతరుల మీద పరుష భాష వాడకుండా, హింస, విధ్వంసాలకు పాల్పడకుండా మీ నిరసనను తెలియచేయండి. కన్నుకు కన్నే పరిష్కారమైతే అంతా చీకటే అని మహాత్మాగాంధీ చెప్పిన మాటల్ని మనం మరువకూడదు.

ఈవేళ్టి ఘటనలు బాధ కలిగించి ఉండొచ్చు. కానీ ఇది జరగకపోతే అంతా బాగున్నట్టే, ప్రజాస్వామ్యం, రాజకీయం బాగుంది అనుకోగలమా? ఈ వేళ జరిగిందానికన్నా ఆ సమస్య ముఖ్యం. ఎలాంటి ఒరవడిని మనం కొనసాగిస్తున్నామో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మన వాదనతో అందరినీ సమన్వయం చేసుకుని, మన ప్రయోజనాలను సాధించుకునేందుకు ఉన్నామా? లేక బడితె ఉన్నవాడిదే బర్రె అనే రీతిలో వ్యవహరిస్తున్నామా? అలాంటప్పుడు రాజ్యాంగం అక్కర్లేదు. చించి పారేయచ్చు. ఈ వ్యవస్థ ఎంత కుళ్లిపోయినా బాగుచేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని గుర్తించాలని అన్ని పార్టీలకూ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో, దేశంలో చట్టసభలు నడుస్తున్న తీరు చూస్తే మనం ఎంత ప్రమాదంలో ఉన్నామో స్పష్టమవుతుంది. ఇందుకు ప్రజలే బాధ్యత తీసుకోవాలి. కేవలం ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కాసేపు స్పందించటంతో ఆగకుండా పరిస్థితిని మార్చేందుకు నడుం బిగించండి. ప్రతిరోజూ ప్రజాస్వామ్య హననం జరుగుతోంది. అనేకమంది బలవుతున్నారు. హక్కులు కాలరాస్తున్నారు. దయచేసి మౌనం వీడండి.

రాజ్యాంగహననం జరుగుతోంది కాబట్టి రాష్ట్రపతి పాలన కావాలి అని నేను అసెంబ్లీలో అన్నట్టు వార్తలపై చర్చ జరుగుతోంది. ఇలాంటి పరిస్థితులే కొనసాగినట్టయితే శాసనసభను సస్పెండ్ చేసి రాష్ట్రపతి పాలన తెచ్చే పరిస్థితి వస్తుంది. ఇది ప్రజాస్వామ్యానికి శుభస్కరం కాదు అని నేను అన్న మాటల్ని పునరుద్ఘాటిస్తున్నాను. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పనిచేయలేని పరిస్థితి కల్పించడం శోభాయమానం కాదు.

తెలంగాణ ప్రాంత ప్రజలకు గుండె లోతుల్లో నుంచి చెబుతున్నాను... మీ హక్కుల పరిరక్షణకు, యువత భవిష్యత్తుకు, సహజవనరుల పరిరక్షణకు, మీ అభివృద్ధికి, విద్య, ఆరోగ్యం, ఉద్యోగాల్లో వాటాకోసం లోక్‌సత్తా నూటికి నూరుపాళ్లు కృషి చేస్తోంది. మాటల్లో కాకుండా చేతల్లో చూపుతోంది. సమస్య రాజుకోవటానికి మూలకారణమైన 14 (ఎఫ్)ను తొలగించాలని రాష్ట్రంలో తొలుత గళం విప్పిన పార్టీ లోక్‌సత్తా ఒక్కటే. శాసనసభలో ఒక్కరే సభ్యుడు ఉన్నా అందరినీ ఒప్పించి 14(ఎఫ్)ను తొలగించేలా తీర్మానం సాధించింది. హైదరాబాద్‌కు ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలను తీసుకురావటం వల్ల అటు తెలంగాణలోని కొన్ని జిల్లాల సాగునీరుతోపాటు ప్రజాప్రయోజనాలకూ భంగం వాటిల్లుతుందని, నగరానికి కృష్ణా జలాల ఫేజ్-3 తేవాలని పోరాడుతూ, ఇక్కడ శాసనసభ్యుల్ని పార్టీలకతీతంగా ఏకం చేసిన పార్టీ లోక్‌సత్తా. కృష్ణా జలాలు నాగార్జునసాగర్ నుంచి దిగువకు వెళ్లకుండా పూర్తిగా తెలంగాణ, రాయలసీమలోని బీడు ప్రాంతాలకసాగుకు మాత్రమే వాడాలని బహిరంగంగా, అంతర్గత సమావేశాల్లో పోరాడుతున్న పార్టీ లోక్‌సత్తా. అలాగే ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష ఉంటే రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా సాధించుకుంటే దానివల్ల ఉపద్రవం ఉండదని, అలాగే ప్రత్యేక రాష్ట్రం వచ్చినా మీకు విద్య, ఆరోగ్యం, ఉపాధి రాకుండా, మీకు ప్రతి జిల్లాకు, పట్టణానికి, గ్రామానికి అధికారాలు ఇవ్వకుండా ప్రయోజనం ఉండదు అని అన్ని ప్రాంతాలలో తొలినుంచీ ఒకే మాట చెప్పింది లోక్‌సత్తా.

కొంతమందికి కొన్ని గళాలు కనిపిస్తే భయం కలగొచ్చు. వారికి విశ్వసనీయత ఉంది, వాస్తవాల్ని వక్రీకరించలేదు కాబట్టి అలాంటివారి గళం మూగపోవాలని వారు భావిస్తున్నట్టుంది. కానీ ఒక్క జేపీ ఉన్నా లేకున్నా వాస్తవాలు ఎప్పుడు మరుగునపడవు. నీతినిజాయతీకి, ధర్మానికి, న్యాయానికి ఎప్పుడూ విజయం ఉంటుంది. ఏది నీతి, ఏది ధర్మం, ఏది సరైనది చెప్పటానికి సంఖ్యాబలం ముఖ్యం కాదు, గుండెబలం కావాలి. అది పుష్కలంగా ఉన్నవాళ్లు లోక్‌సత్తాలో అనేకమంది ఉన్నారు. వ్యక్తికన్నా పార్టీ ముఖ్యం, పార్టీ కన్నా దేశప్రయోజనాలు ముఖ్యం అని నిర్భయంగా చెప్పిన ఏకైక పార్టీ లోక్‌సత్తా. అరచేతితో సూర్యుడ్ని, సూర్యకాంతిని ఆపలేరు. భయపెట్టి స్వేచ్ఛను ఆపలేరు. ఈవేళ రాజకీయం ఎంత దిగజారిందో ప్రజలు గమనిస్తున్నారు. వారు కళ్లు తెరిచే రోజు వస్తుంది. రాజకీయాల్ని ప్రక్షాళన చేసి భవిష్యత్తును కాపాడుకునేందుకు కదలాలలని యువత, రైతులు, మహిళలు, అన్నివర్గాల ప్రజలకూ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజాస్వామ్యం సంకటంలో పడింది. మీ భవిష్యత్తును కాపాడుకోండి. దేశాన్ని బాగుచేయండి.

నా మీద దాడిచేసిందెవరో నాకు తెలియదు. అందువల్ల ఫిర్యాదు చేసినా నా వల్ల ఉపయోగం లేదు. చట్టబద్ధంగా, ఒక పౌరుడిగా నా బాధ్యత పూర్తిగా నెరవేరుస్తాను. ఇదో వ్యక్తి మీద దాడిగా నేను భావించటం లేదు. వ్యవస్థ మీద దాడిగా భావిస్తున్నాను. అందుకే ఈ విషయంలో అందరి బాధ్యతా ఉంది.

ప్రజాస్వామ్యంలో లోపాలకు మందు మరింత ప్రజాస్వామ్యమే. కుళ్లిపోయింది కాబట్టి దూరంగా పారిపోయే పార్టీ లోక్‌సత్తా కాదు. రాజ్యాంగాన్ని చించిపారేయటం, ఎన్నికలను బహిష్కరించటం దానికి పరిష్కారం కాదు. సమావేశాలు సజావుగా జరగాలని, ప్రజాసమస్యలను చర్చించి పరిష్కరించటానికి చట్టసభలు అత్యున్నత వేదికలని లోక్‌సత్తా చెబుతూ, ఆచరణలో చూపుతూ వస్తున్న పార్టీ లోక్‌సత్తా. అందుకే సమావేశాలు సరిగా జరిగేలా చూడాలని అన్ని పార్టీలకూ, సభ్యులకూ విజ్ఞప్తి చేస్తున్నాం.

టీఆర్ఎస్ వారిని ఇప్పటికీ నేనే మిత్రులుగానే భావిస్తున్నా. అందుకే దాడి జరిగాక కూడా ఈటెల రాజేందర్ కనిపిస్తే స్నేహపూర్వకంగా చేయిజాచా. ప్రజాస్వామిక విలువల ఆవశ్యకతపై కేటీఆర్‌తో మాట్లాడాలనుకున్నా.. కానీ అపార్థాలకు ఆస్కారం వస్తుందని విరమించుకున్నా. గౌరవం ఇచ్చిపుచ్చుకోవటం, చిత్తశుద్ధితో అందరి ప్రయోజనాలనూ పరిరక్షించేందుకు కృషి చేయటం లోక్‌సత్తాకు ప్రాణసమాన సూత్రాలు. ■

# తెరాసకు ఇది తగునా?

- డి. అరుణ

తెలంగాణ డిమాండ్ తప్ప మరొకటేదీ ప్రజాస్వామికమైనది కాదని తెలంగాణ రాష్ట్ర సమితి భావిస్తున్నట్టు కనిపిస్తోంది. దేశంలో సర్వోన్నతమైన రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులు తమకు తప్ప మరొకరికి వర్తించరాదని ఆ పార్టీ భావిస్తోందా? గురువారం అసెంబ్లీలో జరిగిన సంఘటనలు చూసిన వారికి అవుననే అనిపించక మానదు. తెరాస ప్రకటించిన సహాయ నిరాకరణ ఏ రూపంలో ఉండబోతున్నదో ఈ ఘటనలతో స్పష్టమైపోయింది. రాష్ట్రానికి రాజ్యాంగ అధిపతి అయిన గవర్నర్ ప్రసంగిస్తుండగా మైక్ లాగేసి దానిని అడ్డుకోడమూ, తన అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తున్న ఒక ఎమ్మెల్యేపై దాడి చేయడమూ... ఇదే సహాయ నిరాకరణ అయితే ఇదిచ్చే దుష్పరిణామాలకు ఆ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ బాధ్యత తీసుకొని జవాబు చెప్పాల్సిన అవసరం తప్పనిసరిగా ఏర్పడుతున్నది. గురువారం ఎమ్మెల్యేపై దాడి జరిగిన సంర్భంలో తెరాసకు చెందిన మరొక ఎమ్మెల్యే, ఆ పార్టీ అధినేత తనయుడు తెలంగాణ ద్రోహుల్ని కొట్టండి అంటూ ఎగదొయ్యడం ఆ పార్టీలోని అప్రజాస్వామిక ధోరణులను బహిర్గతం చేసింది. మనది మహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ. ఇక్కడ ఏ పార్టీకి అయినా తన వాదనను వినిపించే హక్కు ఉన్నది. పైగా రాజ్యాంగం భావ ప్రకటనను ప్రాథమిక హక్కుగా పేర్కొన్నది. ఒక సామాన్యుడి భావ ప్రకటనను అడ్డుకోవడాన్నే న్యాయస్థానాల్లో సవాలు చేయవచ్చు. అటువంటప్పుడు లక్షలాది మంది ప్రజలకు ప్రతినిధిగా ఉన్న వ్యక్తి తన భావాన్ని ప్రకటిస్తుండగా అతడిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమో తెలంగాణ రాష్ట్ర సమితి ఆలోచించుకోవాలి.

ఈ విధంగా తమకు వ్యతిరేక వాదన వినిపించిన వారిపై దాడులు చేయడం లేదా వాటిని ప్రోత్సహించడం తెరాసకు అలవాటుగా మారిపోయినట్టు కనిపిస్తోంది. గత సంవత్సరం ఉస్మానియాలో విద్యార్థులు ఉద్యమం చేస్తున్న సందర్భంగా వారిని కలిసేందుకు వెళ్ళిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నాగం జనార్దన రెడ్డిపై జరిగిన దాడిని ఇంకా ఎవరూ మరువలేదు. ఇప్పుడు తాజాగా ఈ ఘటన. ఇది ప్రజలకు ఎటువంటి సందేశాన్నిస్తుందో ఆ పార్టీ ఆలోచించడం లేదా, లేక ఉద్యమం ముసుగులో ఏం చేసినా నడిచిపోతుందనే ధీమానా అన్నది ఆ పార్టీ పెద్దలకే తెలియాలి. ప్రత్యేక తెలంగాణను కొందరు కోరుకుంటున్నట్టే సమైక్య ఆంధ్ర రాష్ట్రాన్ని మరికొందరు కోరుకుంటున్నారు. ఇది తప్పు కాదు. ఆ మాట అనే హక్కు ఎవరికీ లేదు కూడా. తమ మనోభావాలు గాయపడి, బాధను తట్టుకోలేక పోవడం వల్లనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నట్టు తెరాస వాళ్ళు చెప్పుకుని సమర్థించుకుంటున్నారు. అయితే తెరాస నాయకులు చేస్తున్న ప్రకటనల కారణంగా సమైక్యాంధ్రను కోరుకుంటున్న వారి వ ం నో బ ా ఎా ల వా గాయపడుతున్నాయి. మనోభావాలు గాయపడటంతో భౌతిక దాడులకు దిగుతామని వారూ అనుకుంటే రాష్ట్రం రావణ కాష్టం కావడం తప్ప ఒరిగేది మాత్రం శూన్యమే అవుతుంది.

- **రాజ్యాంగ హక్కులు అందరికీ వర్తించవా!**
- **సహాయ నిరాకరణ నిజరూపం బట్టబయలు**
- **మనోభావాలు అందరికీ ఉంటాయి.**
- **ఏకాభిప్రాయ సాధన బాధ్యత యూపీయేదేనా?**
- **దాడులు, అల్లర్లతో సాధించేదేమిటి?**

ఇంతవరకూ రాష్ట్ర చరిత్రలో గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్న చరిత్ర లేదు. కానీ గురువారం తొలిసారి అటువంటి ప్రయత్నం జరగడం మన రాజకీయాలు ఏ దిశలో వెడుతున్నాయో చెప్పకనే చెప్తున్నది. ఇటువంటి చర్యల ద్వారా తెలంగాణ ప్రజలలో సానుభూతి సంపాదించి తమ ఓటు బ్యాంక్ పెంచుకోవాలని తెరాస ఆశిస్తుండవచ్చు. అయితే అందుకు ఇటువంటి మార్గాలను ఎంచుకోవడం సరైనది కాదు. ఇది తప్పుడు సంకేతాలను ఇస్తుంది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు వ్యవహారం అసెంబ్లీలో తేలేది కాదు. బుధవారం నాడే ప్రధానమంత్రి అది ఏకాభిప్రాయంతో జరగాల్సిన వ్యవహారమని తేల్చి చెప్పారు. అటువంటప్పుడు సామరస్యంగా ఇతర పార్టీలతో చర్చించి దానిని సాధించాలే తప్ప వారిపై దాడులు చేయడం వల్ల ప్రయోజనం ఉండదు. ఈ విషయం ఎందరో మేధావులతో కూడిన తెరాసకు తెలియనిదని అనుకోలేం. మరి వారు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నట్టు? కేవలం తమ అస్తిత్వాన్ని బలపరచుకోబడమే వారి ధ్యేయమా? మరిన్ని సీట్లు సాధించడమే

లక్ష్యమా? అంతేనా? అదే అయితే దాని కోసం అన్ని ప్రాణాలు బలైపోతూ ఉంటే చూస్తూ ఊరుకోవడం ఎంతవరకూ సమంజసం? తొలుత తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగిందని, తరువాత తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం అని మాట్లాడుతున్న తెరాస వాస్తవంలో ఏం సాధించాలను కుంటున్నదో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవల సిన అవసరం కనిపిస్తున్నది.

ఒకవేళ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే తమ ఏకైక ధ్యేయం అనుకుంటే అప్పుడు తెలంగాణ నేతలు చేయాల్సింది దాడులు కాదు. ఢిల్లీలో కూర్చుని ఇతర రాజకీయ పార్టీల మద్దతు సాధించేందుకు ప్రయత్నించడం. అప్పుడు మాత్రమే పార్లమెంటులో బిల్లు పెట్టే అవకాశం ఉంటుంది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. అంతేతప్ప హోంమంత్రి చిదంబరం ప్రకటన చేశారు కనుక ఇక ప్రత్యేక రాష్ట్రం వచ్చేసినట్టే అనుకోవడానికి లేదు. ప్రస్తుతం నడుస్తున్న సంకీర్ణ రాజకీయ యుగంలో ఒక పార్టీ లేదా ఒక మంత్రి హామీ ఇచ్చినంత మాత్రాన అది శిలాశాసనంలా అమలవుతుందనుకునేంత అమాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఉన్నదా? చిన్న రాష్ట్రాలకు అనుకూలమంటూ డప్పు కొట్టుకునే భారతీయ జనతా పార్టీ ఎన్డీయే హయాంలో తెలంగాణను ఎందుకు ఇవ్వలేకపోయింది? నాడు ఎన్డీయేకు మద్దతునిచ్చిన తెలుగుదేశం పార్టీలోనే మంత్రిగా పనిచేసిన వీర తెలంగాణ వాది నాగం జనార్దనరెడ్డి నేడు ప్రస్తుత ప్రభుత్వంపై ఇన్ని విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ నాడే తమ నాయకుడిపై తెలంగాణ కోసం ఎందుకు ఒత్తిడి తేలేకపోయారు? అప్పుడు తెలిసిన సంకీర్ణ ఒత్తిళ్ళు ఇప్పుడు అయనకు అర్థం కావడం లేదా? ఒకవేళ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలనుకున్నా దాని భాగస్వామ్య పక్షాలు అందుకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాయా అన్నది ఒక ప్రశ్నైతే మరి ఈ భాగస్వామ్య పక్షాలతో తెరాస ఎటువంటి సంబంధాలను నెరపుతున్నది అన్నది మరో ప్రశ్న. అటువంటి బాధ్యత తనకేమీ లేదని తెరాస భావిస్తోందా? వీటన్నిటి గురించి ఆ పార్టీ యోచించుకోవలసి ఉన్నది. అంతే తప్ప అసెంబ్లీలలో అల్లర్లు పడడం, తమకు వ్యతిరేకమైన వాదన వినిపించినవారిపై దాడులకు దిగడం వల్ల సాధించేదేమీ ఉండదు.

గురువారం అసెంబ్లీలో జరిగిన సంఘటనలను ఛానెళ్ళలో వీక్షించిన వారికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే పరిస్థితి ఇలా ఉండబోతుందా అనే భీతి కలగడం సహజం. నిజాం నవాబు పట్ల తన మక్కువను ప్రదర్శించి, పొగిడిన తెరాస అధినేత ఆయన అడుగుజాడలలోనే నడవాలనుకుంటున్నారా? నేటి పరిణామాలను గమనిస్తే 'ముబారక్'లు మరో రూపంలో తెరమీదకు రానున్నా రా అనే అనుమానం కలుగక మానదు. ఒకవేళ తెలంగాణ వస్తే అక్కడ రాజ్యామేలేది వీరేనా అనే సందేహం కలుగుతుంది. అసెంబ్లీలో జరిగిన ఘటనలు ఇదే నిజమనడానికి సూచికలా కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించలేని ప్రజాప్రతినిధులు తమ ప్రజలకు ఎటువంటి పాలనను అందించగలుగుతారు? ఒకవేళ తెలంగాణ వచ్చినా కేవలం ఏకపార్టీ పాలనతోనే రాష్ట్రాన్ని నడపాలనే ఉద్దేశంతో తెరాస ఉన్నదా? తెలంగాణ అంశంపై కేవలం తాము మాత్రమే మాట్లాడటానికి అర్హులమని, ఇతర పార్టీలోని తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఆ హక్కులేదన్నట్టుగా, తెలంగాణపై పేటెంట్ తమదే అన్నట్టుగా తెరాస వ్యవహరిస్తున్న తీరు అదే అనుమానాలకు తావిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరితే తప్ప తెలంగాణ గురించి మాట్లాడే అధికారం ఏ రాజకీయ నాయకుడికీ లేదన్న వ్యవహార శైలిలో పూర్తి నియంతృత్వ ధోరణి కనిపిస్తుంది. రేపు తెలంగాణ వచ్చినా అదే వైఖరి కొనసాగితే అక్కడి ప్రజలు కోరికోరి నిజాం పాలననో, ముబారక్ పాలననో కొని తెచ్చుకున్నట్టు అవుతంది తప్ప ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని మాత్రం కాదని అనిపించక మానదు.

ఇక్కడ గల తెలంగాణ ప్రాంత కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధుల ఇళ్ళను ముట్టడించడం, రచ్చబండ వంటి కార్యక్రమాలను అడ్డుకోవడం ద్వారా రోజూ వార్తలలో ఉంటే ఉండచ్చుగాక కానీ దానివల్ల ప్రజలకు ఒరిగేదేమీ ఉండదు. అంతా తానై, అన్నీ తానై ఉండాలనే తపనతో తెలంగాణ రాష్ట్ర సమితి అనాలోచితంగా అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. చందమామను చూపించి పిల్లలను తల్లులు మైమరపించనట్టుగా తెలంగాణను చూపించి ఆ ప్రాంతంలో ఓట్లు పెంచుకునే యోచన చేస్తున్నదే తప్ప తెలంగాణ చందమామ మీద కాలిడేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టడం లేదు. త్వరలోనే పార్లమెంటు సమావేశాలు జరుగనున్నాయి. తెరాసకు ప్రస్తుతం ఇద్దరు ఎంపీలు ఉన్నారు. వారు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారు? వాస్తవానికి వారు ఈ సమయానికి ఢిల్లీలో కూర్చుని ఇతర పార్టీల నాయకులతో చర్చించి, పార్లమెంటులో బిల్లుపెట్టేందుకు ఒప్పించే ప్రయత్నాలు చేస్తూ ఉండాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం సోనియా గాంధీనో, మన్మోహన్ సింగ్‌నో లేక చిదంబరాన్నో డిమాండ్ చేస్తే పార్లమెంటులో బిల్లుకు ఆమోదముద్ర పడదు. దానికి ఎంతో కసరత్తు జరగాలి. అధిక సంఖ్యాకులు ఆ బిల్లును

# కాకరాపల్లి పోలీస్ కాల్పులపై లోక్‌సత్తా నిజనిర్ధారణ కమిటీ

## రణరంగంగా కాకరాపల్లి



శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం కాకరాపల్లిలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును అడ్డుకుంటున్న ప్రజలపై కాల్పులు జరపటాన్ని డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ఖండించారు. వడ్డితాండ్ర ఘటనపై పార్టీ విజయనగరం, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, పోలినాయుడు, కార్యవర్గసభ్యుడు ప్రొఫెసర్ డి. విష్ణుమూర్తితో ఒక నిజనిర్ధారణ కమిటీని నియమించారు. సోంపేట ఘటన మరువకముందే మళ్లీ ఇలాంటి ఘటనలు జరగటాన్ని ప్రభుత్వం ప్రమాదఘంటికగా భావించాలన్నారు. పరిశ్రమల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వల్లే ఇలా జరుగుతోందన్నారు. రాష్ట్రానికి ఎంత విద్యుత్ అవసరం, ఎంత విద్యుదుత్పత్తి అవుతోంది, ఎంత అవసరం, ఎన్ని ప్రాజెక్టులకు ఎందుకు అనుమతిచ్చారో వెంటనే శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూసేకరణ చట్టంలో మౌలికమార్పులు తేవాలని, ఏ భూములు ఎంతమేర సేకరించాలో హేతుబద్ధంగా నిర్ధారించి ప్రాజెక్టుకు అదనంగా కొంతభూమిని అభివృద్ధి చేసి దాన్ని భూములు కోల్పోయినవారికి, పునరావాసం పొందినవారికి ఇవ్వాలని, అక్కడి యువతకు నైపుణ్యాల శిక్షణనిచ్చి ఉపాధి కల్పించాలని అన్నారు. విద్యుత్ ప్లాంట్ల నుంచి కాలుష్యం లేకుండా గ్యాస్ ఆధారితంగా మార్చాలన్నారు. వీటన్నిటినీ ప్రజలకు తెలియచేస్తూ వారి ఆమోదంతోనే పరిశ్రమలు ప్రారంభించాలని జయప్రకాష్ నారాయణ్ అన్నారు.

**(13వ పేజీ తరువాయి...)**

సమర్థించేందుకు అంగీకరించాలి. అప్పుడు మాత్రమే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం వీలవుతుంది. అటువంటివేవీ సాధించకుండా రాష్ట్రంలో అల్లర్లు చేసి ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగిస్తే వచ్చేది రాష్ట్రపతి పాలనే అవుతుందేమో కానీ తెలంగాణ మాత్రం కాదు. ఈ చిన్న విషయం తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులకు తెలియదని భావించాలా?

ఈ మొత్తం ఘటనలో రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన, నిర్లక్ష్య వైఖరి కూడా స్పష్టమౌతున్నది. తెరాస నాయకులు సహాయ నిరాకరణ గురించి, గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడాన్ని గురించి గత కొన్ని రోజులుగా ప్రకటనలు చేస్తున్నప్పుడు దానిని పరిమితులలో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ప్రభుత్వంపైనే ఉన్నది. గవర్నర్ ప్రసంగిస్తున్నప్పుడు పోడియం వద్ద మార్షల్సను పెట్టి ఉండవచ్చు. లాబీ, మీడియా పాయింట్ వద్ద సరైన పోలీస్ పహారా వంటివి ఏర్పాటు చేయవచ్చు. సంబంధిత వ్యక్తులను మినహా ఇతరులను లోపలికి అనుమతించకుండా ఉండవచ్చు. అయితే అవేవీ జరగలేదని ఛానెళ్ళ సాక్షిగా రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యింది. కాకపోతే అర్థం కానిది ఒక్కటే – ఈ దుష్ట రాజకీయ క్రీడను తెరవెనుక ఉండి ఆడిస్తున్నది ఎవరు? ఎవరు సూత్రధారులు? ఎవరు పాత్రధారులు? అన్నదే. ■

**(సూర్య సౌజన్యంతో...)**

# పాత మూసలోనే కొత్త బడ్జెట్

ఇది బడ్జెట్ల కాలం. 2011–12 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీని తర్వాత రైల్వేబడ్జెట్, యూనియన్ బడ్జెట్లు ఒక దానివెంట ఒకటి తోసుకొని వస్తాయి. కొత్త ఆర్థిక మంత్రి కొత్త రుచి చూపిస్తారని ఆశిస్తే అది పాత మూసలోనే బయటికొచ్చింది.

బడ్జెట్లు అధికార పక్షం విధానాలకి స్థూలంగా అద్దం పడతాయి. తమదైన అభివృద్ధి మార్గాన్ని నిర్దేశిస్తాయి. ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాలను సూచిస్తాయి. కానీ రాను రాను మన బడ్జెట్లు ఈ మౌలిక లక్ష్యాలను గాలికి వదిలేస్తున్నాయి. రాజ్యాంగం నిర్దేశించింది, గనుక ప్రతి ఏటా బడ్జెట్‌లు తప్పనిసరి గనుక ప్రభుత్వాలు దీనిని ఒక అధికార తంతుగా దిగజారుస్తున్నాయి. పాత బడ్జెట్ కాపీ దగ్గర పెట్టుకోవడం 10–12శాతం జమలు–ఖర్చులను పెంచడం దానికి అనుగుణంగా అంచనాలు రూపొందించడం, కూడికలు, తీసివేతలు సరి చూసుకోవడం బడ్జెట్‌ను ''మమ'' అనిపించుకోవడంతో సరిపెట్టుకుంటున్నారు. ఎన్నికల సంవత్సరంలో ఓటు బ్యాంకు బడ్జెట్లు, మామూలు సంవత్సరాలలో యధాస్థితి కొనసాగింపు అన్నది ఆనవాయితీ అయింది. తర్వాత బడ్జెట్ దారి బడ్జెట్‌దీ ఖర్చులదారీ ఖర్చులదీ అవుతున్నది. నిధులుంటే విడుదల చెయ్యడం లేకపోతే కోతలు పెట్టడం పరిపాటి అయింది. ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ అక్షరాల దీనికి అద్దం పడుతున్నది. ఇది అభివృద్ధికి దిశానిర్ధేశం చేసే బడ్జెట్ కాదు.

సంక్షేమానికి దోహదం చేసే బడ్జెట్ కాదు. కేవలం యధాస్థితి కొనసాగింపు బడ్జెట్ మాత్రమే.

మొత్తం మీద కొత్త ఆర్థిక మంత్రి అంకెల కసరత్తు బాగానే చేశారు. రెవెన్యూ మిగులు చూపించి సంతృప్తి వ్యక్తపరిచారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 4శాతం మించి ద్రవ్యలోటు వుండకూడదన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లోబడిద్రవ్యలోటు వుండేలా 2.95 శాతంగా దానిని చూపించారు. దీంతో బడ్జెట్‌ను అంకెలలో భేషుగ్గా రూపొందించారు.

**వ్యతిరేక అంశాలు**

మొదటిది ప్రణాళికేతర వ్యయం. 2011–12 సంవత్సరానికి 1,28,770 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌లో సింహభాగం 80,984 కోట్లు ప్రణాళికేతర వ్యయానికి కేటాయించారు. ప్రణాళికావ్యయాన్ని 47,557 కోట్లుగా చూపించారు. ద్రవ్యలోటు 17,601 కోట్లుగా వుంది. ఈ లోటు అంటే లేని డబ్బు అప్పులనైనా పెంచుకోవాలి. లేదా అదనంగా పన్నులు విధించాలి అదీ కాకపోతే కేటాయింపులో కోతలు విధించాలి. గత బడ్జెట్ అనుభవం చూస్తే 1,13,675 కోట్ల అంచనాతో ప్రారంభం అయి 1,11,195 కోట్లతో ముగిసింది. అందులో ప్రణాళికేతర వ్యయం అంచనాలకు మించి 1500 కోట్లు పెరిగితే ప్రణాళికా వ్యయంతో 4000 కోట్లు కోతలు విధించారు. ఈ బడ్జెట్ కూడా అదే ధోరణిలో నడుస్తుంది. అంతిమంగా ప్రణాళికా పద్దులు కోతలతో ముగుస్తాయి. ఇలా రాష్ట్ర బడ్జెట్‌లలో రానురాను అభివృద్ధేతర వ్యయం పెరగడం, ప్రణాళికావ్యయానికి కోతలుపెట్టడం బడ్జెట్‌లో మౌలిక తిరోగమనాన్ని సూచిస్తున్నది.

రెండవది పెరుగుతున్న అప్పుల భారం. గత బడ్జెట్ నాటికే 1,22,000 కోట్లకు రుణభారం పెరిగింది. ఈ బడ్జెట్ తర్వాత అది 1,50,000 కోట్లకు చేసే పరిస్థితి కనిపిస్తున్నది. గతంలోనే రుణాలపై వడ్డీల కోసం చెల్లించడానికి 10 వేలకోట్లు భారం అయితే ఇప్పుడది మరో 2వేల కోట్లు అదనంగా కాజేస్తుంది.

## రాష్ట్ర బడ్జెట్... సంగ్రహ రూపం

| వివరం | 2009-10 | 2010-11 (స.అం) | 2010-11 (స.అం) | 2011-12 (బ.అం) |
|---|---|---|---|---|
| రెవెన్యూ వసూళ్లు | 64,678 | 90,648 | 87,432 | 1,00,995 |
| మూలధన వసూళ్లు | 20,748 | 23,027 | 23,763 | 27,775 |
| మొత్తం వసూళ్లు | 85,426 | 1,13,675 | 1,11,195 | 1,28,770 |
| ప్రణాళికేతర వ్యయం | 54,197 | 73,347 | 74,718 | 80,984 |
| ప్రణాళికా వ్యయం | 30,910 | 40,313 | 36,339 | 47,558 |
| మొత్తం వ్యయం | 85,107 | 1,13,660 | 1,11,057 | 1,28,542 |
| రెవెన్యూ వ్యయం | 63,448 | 87,100 | 86,892 | 97,170 |
| ద్రవ్య లోటు | 14,009 | 12,982 | 13,670 | 17,602 |

ఇలా రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకు పోయి కొత్తగా తెచ్చే అప్పులు వడ్డీలు చెల్లించడానికి సరిపెట్టుకోవలసి వస్తుంది.

మూడవది ఆస్తులు పెంచి పెట్టుబడులు తగ్గిపోవడం ప్రతి బడ్జెట్‌లోనూ ఆస్తుల పెంపుదల మీద పెట్టే ఖర్చు తగ్గిపోతున్నది. కేపిటల్ ఎక్సెపెండీచర్ కేటాయింపులు 12000 కోట్లకే పరిమితం చెయ్యడం దీనికితోడు సంవత్సరాంతానికి కోతలు పెట్టడంతో స్థిరమైన అభివృద్ధికి హాని జరుగుతుంది.

నాలుగవది మద్యాన్ని ఆదాయమార్గంగా ఎంచుకోవడం. గత ఏడాది స్థూల అంచనాల ప్రకారం మద్యం మీద రాబడి సుమారుగా 13,000 కోట్లుగా వుంది. ఈ సంవత్సరం దానిని మరింత ప్రోత్సహిస్తున్నారు. మొత్తం పన్నుల ఆదాయం 56,000 కోట్లు వుంటే ఈ ఏడాది మద్యం మీద ఆదాయం 15,000 కోట్లు దాటుతుంది. అంటే 20-25శాతం ఆదాయం మద్యం అమ్మకాల మీదే రాబట్టడం పేదప్రజల రక్తాన్ని పిండుకోవడం మాత్రమే. సంక్షేమ కార్యకలాపాలకు 8 వేలకోట్లు ఖర్చుచేస్తూ దానికి రెట్టింపు ఆదాయాన్ని మద్యం ద్వారా పొందడం, మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకోవడం రాష్ట్ర ప్రభుత్వ దివాళకోరుతనానికి అద్దం పడుతున్నది. ఇవి కొన్ని ప్రతికూలంశాలు మాత్రమే.

**విస్మరణకు గురైన అంశాలు**

**మొట్టమొదటిది రైతాంగం - వ్యవసాయరంగం**

ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో వ్యవసాయ రంగం సాధించిన 8.39 వృద్ధిరేటునుశ్లాఘించారు. ఈ సంవత్సరం అదనంగా 34 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందని ప్రకటించారు. కాని మరోపక్క రైతులు అయిన కాడికి అమ్ముకుని నష్టపోయిన అంశాన్ని, ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితిని, కౌలురైతులకు పరపతి, ఇతర రాయితీలు అందించే ఏర్పాటు గురించి మాట మాత్రమైన ప్రస్తావన లేకపోవడం యాదృచ్ఛికం కాదు. వ్యవసాయాన్ని లాభసాటి చేసే తలంపుగాని, విధానాలుగాని ఈ ప్రభుత్వం దగ్గర లేవనే దానికి ఇది దృష్టాంతం మాత్రమే.

36 లక్షల టన్నులు అదనపు ఉత్పత్తి ఉన్నప్పుడు కూడా ఆహారధాన్యాల అంతరాష్ట్ర మార్కెట్‌ను నిషేధించడం, అంతర్జాతీయ మార్కెట్‌లో సన్నరకాలకీ, ఉప్పుడు బియ్యానికి గిరాకీ ఉన్న సమయంలో ఈ అవకాశాలను రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా వినియోగించుకోవడానికి ప్రభుత్వం విధాన ప్రకటన చేస్తుందని భావించారు. మధ్య దళారుల దోపిడీని అరికట్టే చర్యలు ప్రతి పాదిస్తారని ఆశించారు.

అలాగే ఆహారధాన్యాల మద్దత్తు ధరని లాభసాటి ధర

**రాష్ట్ర బడ్జెట్‌లో ప్రణాళికేతర వ్యయం (రూ. కోట్లలో)**

| అంశం | 2010-11 | 2011-12 |
|---|---|---|
| వేతనాలు | 22,724 | 27,131 |
| వడ్డీ చెల్లింపులు | 10,196 | 11,437 |
| రుణాల తిరిగి చెల్లింపులు | 9,733 | 9,710 |
| పింఛన్లు | 8,428 | 9,693 |
| వేతనేతర ఖర్చు | 2,649 | 3,112 |
| నిర్వహణ | 1551 | 1527 |
| రుణాలు, అడ్వాన్సులు | 123 | 123 |
| బియ్యం రాయితీలు | 3,000 | 2,500 |
| విద్యుత్ రాయితీలు | 4,500 | 4,300 |
| ఉపకారవేతనాలు | 498 | 498 |
| ఇతర | 8,226 | 8,478 |

**రాష్ట్రంలో పన్నుల రాబడి (రూ.కోట్లలో)**

| పన్నులు | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 |
|---|---|---|---|---|---|
| ఆస్తిపన్ను | 3,320.70 | 3,141.39 | 2,932.69 | 3,837.00 | 4,482.60 |
| మద్యం అమ్మకాలు | 4,040.69 | 5,752.61 | 5,848.59 | 7,912.00 | 9,014.40 |
| అమ్మకం పన్ను | 19,026.49 | 21,851.66 | 23,640.22 | 31,838.00 | 38,305.60 |
| వాహన పన్ను | 1,603.8. | 1,800.62 | 1,995.30 | 2,778.00 | 3,433.60 |
| విద్యుత్ పన్ను | 195,36 | 218.54 | 159.25 | 264.00 | 277.20 |
| ఇతర పన్నులు | 171.00 | 203.13 | 169.01 | 239.62 | 263.57 |

చెయ్యడానికి కేంద్రం మీద ఒత్తిడి చెయ్యడానికి లేదా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బోనస్ ప్రకటించే హామీలు ఇందులో లేవు.

కౌలురైతులకు పరపతి, రాయితీలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష సమావేశాలు, ప్రజాభిప్రాయ సేకరణలు వగైరా హడావిడి చేసిన ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రసంగంలో దానిని ప్రస్తావించనే లేదు.

వ్యవసాయాధారిత పరిశ్రమలు, అదనపు విలువ కల్పించడానికి నిల్వచేసుకునే గొడవున్లు-మార్కెట్ యార్డులను రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా మార్చే యోచన కూడా చెయ్యలేదు. కేవలం ప్రకృతివైపరీత్యాల బీమాను, బ్యాంకు రుణాలను ప్రస్తావించి ఊరుకున్నారు. ఇంత పెద్ద బడ్జెట్‌లో 60 శాతం ప్రజలకు జీవనాధారంగా వున్నా వ్యవసాయరంగానికి కేవలం 2,600 కోట్లు కేటాయింపులతో సరిపెట్టుకోవడం రైతులకు తీవ్ర నిరాశ కలిగించి తీరుతుంది.

**రెండవది పారిశ్రామిక రంగం**

ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో పారిశ్రామిక వృద్ధిరేటును 7.79 శాతంగా అంచనా వేశారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటుకంటే (8.39) కంటే పారిశ్రామిక వృద్ధి రేటు తక్కువగా వుండడం కంటే సిగ్గుచేటు మరొకటి వుండదు. నిజానికి ఇది రెట్టింపు వుండాలి. అప్పుడే అన్ని తరగతుల యువతకీ ఉపాధి అవకాశాలు మెరుగౌతాయి. గుజరాత్‌రాష్ట్రం 15లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను సంపాదించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేవలం 5కోట్లలో 17,000 కోట్లు మాత్రమే ఆకర్షించడం మన వైఫల్యంగా ప్రభుత్వం గుర్తించలేదు. దీనికి రాష్ట్రంలో దేశంలో అంతర్జాతీయంగా తగిన వాతావరణం కల్పించడానికి పెట్టుబడుల ఆకర్షణకు ఎలాంటి చొరవలూ ఈ బడ్జెట్‌లో లేవు.

రవాణా, మౌలిక సదుపాయాల రంగానికి కేటాయింపులు పెంచడం ఒక్కటే ఊరట గల్గించే చర్యగా కనిపిస్తున్నది.

**మూడవది యువతకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు**

ప్రభుత్వం రాజీవ్ ఉద్యోగశ్రీ పేరుతో దానికి చేస్తున్న ప్రయత్నాలు ఆహ్వానించదగినవే. కాని రాష్ట్రంలో తక్కువ చదువుతో నిరుద్యోగులుగా వున్న లక్షలాది మందికి ఉపాధి కల్పించడానికి తగిన స్థాయిలో అది లేదు. యువతలో నిరాశతో పాటు అసంతృప్తి పెల్లుబుకుతున్నది. దీనికి తగిన క్రాష్ ప్రోగాంని ప్రభుత్వం ప్రకటించడం అవసరం ఏదో ఒక నైపుణ్యం పేరుతో అరకొర శిక్షణ కాకుండా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలకు అనుగుణమైన దీర్ఘకాలిక శిక్షణ, శిక్షణకాలంలో ఉపకార వేతనం అవసరం. అలాగే అందుబాటులో ఉపాధి కల్పనకోసం చిన్న పట్టణాల అభివృద్ధి, వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటు, మాన్యుఫాక్చరింగ్ రంగం మీద దృష్టి కలగలసినడవాల్సి వుంది. ఇలాంటి సమక్య దృష్టి బడ్జెట్‌లో లోపించింది.

**వ్యవసాయంలో వివిధ పథకాలకు కేటాయింపులు**

| వివిధ కార్యక్రమాలు | రూ కోట్లలో |
|---|---|
| సన్న చిన్నకారు వ్యవసాయ కూలీ పథకం | 57.00 |
| జాతీయ నూనెగింజల అభివృద్ధి పథకం | 42.41 |
| సన్న, చిన్నకారుకు పంటల భీమా సాయం | 3.08 |
| రైతు శిక్షణలు వ్యవసాయ విస్తరణలు | 161.13 |
| వ్యవసాయ పరిశోధనలు | 275 |
| సమగ్ర పట్టు పరిశోధన అభివృద్ధి పథకం | 97.66 |
| గార్డెన్ల అభివృద్ధి | 21.93 |
| కూరగాయాల అభివృద్ధి | 12.22 |
| భూసార పరిరక్షణ | 332 |
| వ్యవసాయ యాంత్రీకరణ | 301 |
| వర్షాభావ ప్రాంతాల అభివృద్ధి | 474.99 |
| ఉద్యాన రంగం అభివృద్ధి | 606 |

**ప్రణాళిక పద్దులో కొత్త పథకాలకు నిధులు**

| పథకం కేటాయించిన నిధులు | (రూ కోట్లలో) |
|---|---|
| ప్రాథమిక విద్య బలోపేతం | 179 |
| అడవుల నిర్వహణ | 34 |
| ఆధార్ కార్డుల జారీ | 25 |
| డిస్ట్రిక్ ఇన్నోవేషన్ ఫండ్ | 11 |
| **రాష్ట్ర ప్రత్యేక అవసరాలకు కేటాయింపులు...** | |
| విత్తన నిధిపథకం (సీడ్ బ్యాంక్ స్కీం) | 25 |
| జైళ్ళ నిర్మాణం | 23 |
| పోలీస్ శిక్షణ కళాశాల ఆధునీకరణ | 25 |
| మారుమూల గిరిజన ప్రాంతాల్లో నీటిసౌకర్యం | 50 |
| గ్రామీణ ప్రాంతాల్లో పిహెచ్‌సిల ఏర్పాటు | 50 |
| లవణాలు ఎక్కువ వున్న ప్రాంతాల్లో తాగునీటి సరఫరా | 88 |
| శిల్పారామాల ఏర్పాటు | 5 |
| కాలుష్య నియంత్రణ మండలి బలోపేతం | 5 |
| పురాతన స్థలాల సంరక్షణ | 25 |

**నాల్గవది విద్య-ఆరోగ్యం**

పాఠశాల విద్యకి కేటాయింపులో పెంచారు. కానీ విద్యాహక్కు చట్టం అమలుకి తగిన విధంగా అవి లేవు. మరొకపక్క భవనాల నిర్మాణం ఉపాధ్యాయుల ఏర్పాటుతోనే విద్యాభివృద్ధి జరగదు. మంచి ప్రమాణాల పాఠశాల విద్యను అందించడానికి ఈ బడ్జెట్‌లో ఎలాంటి సంకల్పాన్ని ప్రదర్శించలేదు.

అలాగే ఆరోగ్యరంగంలో గ్రామీణ స్థాయిలో వైద్య ఆరోగ్యం, ప్రసూతి సౌకర్యాలు అధ్వాన్నంగా వున్నాయి. కనీసవసతులు మందులు, డాక్టర్లు, సిబ్బంది లేకుండానే సాగిపోతున్నది. దీనిని చక్కదిద్దే ఏర్పాట్లు గాని, కేటాయింపులు గాని లేవు. కొన్ని జబ్బులకు ఖరీదైన వైద్యసేవలు అందిస్తున్నామన్న ప్రచారం తప్ప రోజువారీ జబ్బులకు ప్రజలు జేబులు గుల్ల అవుతున్న వాస్తవాన్ని బడ్జెట్ పట్టించుకోలేదు.

**అయిదవది సంక్షేమం :**

ఉచితాలు, రాయితీలు తాయిలాలు కొనసాగింపు తప్ప పేదలని తమకాళ్ల మీద నిలబడే స్థితిని, వారిపిల్లలు మంచిప్రమాణాల విద్య ద్వారా ఎదిగే అవకాశాల కల్పన మీద ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. ఈసారి కనీసం బడుగు, బలహీన వర్గాల పిల్లలకి ఉన్న చదువులకు ఫీజులు చెల్లింపులకు కూడా తగిన కేటాయింపుల బడ్జెట్‌లో స్పష్టంగా కనిపించడం లేదు. మొత్తం మీద ప్రస్తుత సంక్షేమ కార్యక్రమాలకి లేదా విద్యార్థుల ఫీజులకి దేనికో ఒకదానికి కోత తప్పని అయోమయస్థితిని ఈ బడ్జెట్ కల్పించింది. పేదరిక నిర్మూలనకి ఇప్పటికైన ప్రభుత్వం ఒక వ్యూహాన్ని కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఫీజుల చెల్లింపుపై విధాన ప్రకటన చెయ్యాలి. ఎప్పటికప్పుడు సమస్యను దాటవేసే స్థితి ఎవరినీ సంతృప్తి పరచదు.

**ఆరవది స్థానిక ప్రభుత్వాల సాధికారత :**

గ్రామీణాభివృద్ధి పట్ల ప్రభుత్వం తన పాత ధోరణినినే కొనసాగిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. ఏడాదికోసారి నిర్వహించే రచ్చబండలూ, పల్లెబాటలు, జన్మభూములు పరిష్కారంగా ప్రచారం చేసుకోవడం పరిపాటి అయింది. ఈ బడ్జెట్ ప్రసంగంలో కూడా రచ్చబండ చుట్టూ తాము సాధించిన విజయాలను ప్రకటించుకున్నారు. స్థానిక ప్రభుత్వాలకు అంటే పంచాయితీలకు, మున్సిపాలిటీలకు అధికారాలు, నిధులు, సిబ్బంది బదిలీ చేసి రాజ్యాంగస్ఫూర్తికి అనుగుణంగా చర్యలు తీసుకునే యోచన ఇసుమంతైనా ఈ బడ్జెట్‌లో కానరాలేదు. పౌరసేవలు అందడంలేదని తమ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలోనైనా ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాల సాధికారతకు చర్యలు తీసుకోకపోవడం తమ కేంద్రీకృత పాలనా విధానాలకి దర్పణంగా కనిపిస్తుంది. జిల్లాల వారీగా బడ్జెట్లు ప్రకటన చేసి తాము ఖర్చుచేస్తున్న సొమ్మునే తలసరి గ్రాంటుగా 1000 రూపాయల చొప్పున పంచాయితీలకు, మున్సిపాలిటీలకు కనీసం 8000 కోట్లు అందిస్తే పరిష్కారాలు లభించి వుండాలి. అలాంటి చర్యలు తీసుకునే సాహసాన్ని లేదా సంకల్పాన్ని యీ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.

ఇవి కొన్ని ముఖ్యమైన విస్మరణలు మాత్రమే. మొత్తం మీద ఈ బడ్జెట్ కొత్త ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టినా కొత్తతరహా బడ్జెట్‌గా మాత్రం లేదు. అభివృద్ధికీ, సంక్షేమానికీ, స్థానిక ప్రభుత్వాల సాధికారితకు కొత్త దిశానిర్దేశం చేసేదిగానూ లేదు.

**- డి.వి.వి.యస్. వర్మ**

**విద్యాశాఖ ప్లాన్ బడ్జెట్ వివరాలు... (రూ.కోట్లలో)**

| విషయం | 2010-11 | 2012-11 | 2011-12 |
|---|---|---|---|
| సాధారణ విద్యకు | 1015.20 | 1425.88 | 1997.02 |
| మధ్యాహ్న భోజనం | 842.84 | - | 1178.89 |
| ఆర్ఎంఎస్ఎ | 175.00 | - | 300.00 |
| మోడల్ స్కూళ్లకు | 125.00 | - | 200.00 |
| కంప్యూటర్ విద్య | 93.53 | - | 249.11 |
| రాజీవ్ విద్యా మిషన్ | 448.46 | 805.08 | 984.43 |
| వయోజన విద్య | 30.00 | 23.10 | 20.00 |
| పబ్లిక్ లైబ్రరీస్ | 44.06 | 44.06 | 50.06 |
| బాల భవన్ | 10 | 10 | 10 |
| స్పోర్ట్స్ అండ్ యూత్ | 55 | 55 | 55 |
| ఇతర వ్యయాలు | 2 | 2 | 2 |
| మొత్తం | 1891.89 | - | 3142.88 |

# సాగునీటి గణాంకాలు

## కొన్ని ముఖ్యమైన బడ్జెట్ గణాంకాలు

| ప్రాజెక్టు | కేటాయింపు | బడ్జెట్ | విడుదల | పెండింగ్ బిల్లు |
|---|---|---|---|---|
| ప్రాజెక్టు | 20 | 20 | 0.26 | 2.84 |
| వంశధార ఫేస్-2, స్టేజి-2 | 75 | 270 | 73 | 6.86 |
| తోటపల్లి | 40 | 143.83 | 21.08 | 14.93 |
| జంజావతి | 10 | 19.39 | 1.93 | 0.68 |
| మహేంద్రతనయ | 35 | 35 | 4 | - |
| తారకరామతీర్థ | 25 | 37.39 | 3.18 | - |
| పుష్కర ఎత్తిపోతల | 45 | 98.09 | 21.65 | 4.72 |
| తాడిపూడి ఎత్తిపోతల | 80 | 132.23 | 17.53 | 13.85 |
| పోలవరం | 1000 | 700 | 43.53 | 88.82 |
| పులిచింతల | 175 | 125 | 60.74 | 23.6 |
| వెంకట నగరం | 25 | 35 | 2.65 | 1.65 |
| భూపతిపాలెం | 30 | 30 | 14 | 7.85 |
| ముసురుమిల్లి | 20 | 20 | 28.91 | - |
| చింతలపూడి | 75 | 60 | 2.18 | 67.51 |
| ఉత్తరాంధ్ర సుజలస్రవంతి | 10 | 10 | 0 | - |
| గుండ్లకమ్మ | 25 | 85 | 5.63 | - |
| వెలిగొండ | 545 | 565 | 594.23 | 271.55 |
| కొరిశపాడు | 50 | 55 | 32.80 | 2.78 |
| పాలేరు రిజర్వాయర్ | 25 | 25 | 0.32 | - |
| సోమశిల | 140 | 90 | 33.25 | 9.54 |
| పెన్నానది | 100 | 25 | 4.28 | 31.32 |
| కస్పూరు కాలువ | 10 | 10 | 2.03 | 3.5 |
| తెలుగుగంగ | 180 | 190.81 | 83.83 | 77.84 |
| గాలేరు నగరి | 540 | 660 | 160.78 | 107.68 |
| గండికోట-చిత్రావతి ఎత్తిపోతల | 305 | 380 | 91.07 | 62.45 |
| పీబీసీ ఆధునికీకరణ లింగాలకాలువ | | | | |
| మైలవరం | 20 | 20 | 7.15 | 2.67 |
| ఎస్ఆర్‌బిసి | 70 | 105 | 53.34 | 1.17 |
| కె.సి కెనాల్ | 60 | 60 | 13.65 | 2.15 |
| తుంగభద్ర ఎల్లెల్సీ | 70 | 90 | 12 | 7.91 |
| హంద్రీనీవా | 660 | 615 | 397 | 192.27 |
| గురురాఘవేంద్ర, పులికనుమ | 100 | 70 | 43.53 | 50.38 |
| హెచ్చెల్సీ మొదటిదశ | 50 | 45 | 14 | 17.49 |
| హెచ్చెల్సీ రెండోదశ | 110 | 110 | 14.90 | 21.51 |
| తుంగభద్ర బోర్డు | 40 | 78 | 0 | - |
| ఎస్ఎల్‌బిసిఉదయసముద్రం | 450 | 419.63 | 273.78 | 167.30 |

| ప్రాజెక్టు | కేటాయింపు | బడ్జెట్ | విడుదల | పెండింగ్ బిల్లు |
|---|---|---|---|---|
| కల్వకుర్తి | 250 | 330 | 141.68 | 53 |
| భీమా ఎత్తిపోతల | 260 | 414.55 | 65.73 | 31 |
| సంగంబండ | 15 | 20.26 | 0 | - |
| నెట్టెంపాడు | 233 | 283 | 129.20 | 78 |
| కోయిల్‌సాగర్ | 60 | 60 | 25 | 15 |
| రాజోలిబండ | 30 | 30 | 1.33 | - |
| జూరాల | 80 | 115 | 48.87 | 11 |
| శ్రీరాంసాగర్ -1 | 75 | 75 | 105.17 | 10.69 |
| కడెం ప్రాజెక్టు | 15 | 15 | 3.6 | 8.50 |
| శ్రీరాంసాగర్ -2 | 250 | 250 | 21.78 | 3.76 |
| ఎస్సారెస్పీ వరదకాలువ | 200 | 550 | 170.90 | 68.68 |
| దేవాదుల | 1138.35 | 694.21 | 585.27 | 537.17 |
| ఎల్లంపల్లి | 360 | 375 | 355 | 197.85 |
| ప్రాణహిత - చేవేళ్ల | 608.28 | 700 | 33.57 | 57.58 |
| దుమ్ముగూడెం - టేల్‌పాండ్ | 200 | 305 | 155.15 | 23.16 |
| రాజీవ్ దుమ్ముగూడెం | 150 | 170 | 66.85 | 32.27 |
| ఇందిరా దుమ్ముగూడెం | 225 | 235 | 53.35 | 19.32 |
| దుమ్ముగూడెం జల విద్యుత్తు ప్రాజెక్టు | 25 | 25 | 0 | - |
| కంతనపల్లి | 50 | 35 | 0 | - |
| సింగూరు | 25 | 50 | 7.33 | 3.41 |
| నిజాంసాగర్ | 150 | 100 | 22.19 | - |
| అలీసాగర్ | 20 | 15 | 1.48 | 8.63 |
| గుత్ప | 25 | 25 | 18.49 | - |
| లెండి | 60 | 55 | 8.18 | 22 |
| చౌటుపల్లి హనుమంతరెడ్డి | 5 | 10 | 3.05 | - |
| లోయర్ పెన్‌గంగ | 10 | 10 | 0 | - |
| సి.ఇ. నాగార్జున సాగర్ | 110 | 110 | 57.22 | 28.49 |
| నాగార్జునసాగర్ ఆధునికీకరణ | 300 | 200 | 45.73 | 50 |
| కృష్ణాడెల్టా ఆధునికీకరణ | 200 | 35 | 6.40 | 29 |
| గోదావరి డెల్టా ఆధునికీకరణ | 120 | 38.80 | 15.85 | 13.85 |
| మధ్య తరహా ప్రాజెక్టులు | 375 | 475 | 86 | 23 |
| చిన్న నీటి వసరులు | 2081.92 | 1680 | 502.65 | 238.61 |
| ఎత్తిపోతల నిర్వహణ | 300 | 102 | 0 | - |
| ఆయకట్టు అభివృద్ధి శాఖ | 681.40 | 508.74 | 143.53 | 26.84 |
| భూగర్భజల శాఖ | 51 | 29 | 8.87 | - |

**నోట్ : లెక్కలన్నీ రూ . కోట్లలో**

## పథకాలు.. కేటాయింపులు

| (రూ.కోట్లలో) | 2010-11 | 2011-12 |
|---|---|---|
| సంక్షేమపింఛన్లు | 1,932 | 1,932 |
| జేఎన్ఎన్‌యూఆర్ఎం | 1,750 | 1,750 |
| ఆర్ అండ్ బి రోడ్లు | 1,594 | 2,054 |
| ఆరోగ్యశ్రీ | 925 | 925 |
| రాష్ట్రీయ కృషివికాస్ యోజన | 451 | 605 |
| రాజీవ్‌గాంధీ విజ్ఞాన విశ్వవిద్యాలయం | 400 | 425 |
| ఔటర్ రింగ్ రోడ్డు | 385 | 677 |
| వెనుకబడినప్రాంతాలగ్రాంట్ నిధి | 383 | 348 |
| గ్రామీణ ఉపాధిపథకం(10%) | 300 | 600 |
| జంటనగరాలకుగోదావరినీటిసరఫరా | 250 | 250 |
| పారిశ్రామిక ప్రోత్సాహక రాయితీలు | 200 | 200 |
| స్కాలర్‌షిప్పులు, ట్యూషన్ ఫీజ్ చెల్లింపులు | 1,772 | 2,501 |
| ఇందులో బీసీ సంక్షేమం | 789 | 1,067 |
| సాంఘిక సంక్షేమం | 338 | 696 |
| ఈబీసీ స్కాలర్‌షిప్పులు | 300 | 325 |
| మైనారిటీ సంక్షేమం | 210 | 250 |
| గిరిజన సంక్షేమం | 135 | 155 |
| వికలాంగుల సంక్షేమం | 7 | 8 |
| సర్వశిక్ష అభియాన్ | 350 | 650 |
| రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ | 300 | 500 |
| పోషకాహార కార్యక్రమం | 465 | 465 |
| నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం | 385 | 385 |
| పట్టణసంస్కరణలు,మునిసిపల్ సేవలు | 363 | 200 |
| మధ్యాహ్న భోజన పథకం | 270 | 372 |
| డ్వాక్రా రుణాల పావలా వడ్డీ | 200 | 400 |
| మునిసిపల్ అంతర్గత రోడ్లనిర్వహణ | 155 | 155 |
| సమగ్ర హాస్టళ్ళ భవనాల నిర్మాణం | 100 | 150 |
| సమగ్ర గురుకుల పాఠశాలలు | 73 | 90 |
| రైతుల రుణాలపై పావలా వడ్డీ | 60 | 75 |
| రాజీవ్ ఉద్యోగశ్రీ | 35 | 40 |
| హైదరాబాద్ మెట్రో రైలు | - | 150 |
| ప్రత్యేక అభివృద్ధి నిధి | - | 400 |
| రైతుల ఖరీఫ్ రుణాల వడ్డీ మాఫీ | - | 200 |
| బస్సుల కొనుగోలు కోసం ఆర్టీసీకి రుణం | - | 200 |

## తలసరి ఆదాయంలో ఎవరెక్కడ?

(ప్రస్తుత ధరల ఆధారంగా అంచనా రూ.లలో)

| జిల్లా | 2008-09 | 2009-10 |
|---|---|---|
| శ్రీకాకుళం | 28,089 | 33,779 |
| విజయనగరం | 34,421 | 38,424 |
| విశాఖపట్నం | 66,976 | 73,964 |
| తూర్పుగోదావరి | 47,616 | 54,453 |
| పశ్చిమ గోదావరి | 43,051 | 49,051 |
| కృష్ణా | 51,658 | 60,534 |
| గుంటూరు | 43,537 | 48,639 |
| ప్రకాశం | 47,500 | 54,450 |
| నెల్లూరు | 45,723 | 52,850 |
| చిత్తూరు | 35,201 | 40,391 |
| కడప | 36,360 | 42,967 |
| అనంతపురం | 37,082 | 41,693 |
| కర్నూలు | 36,279 | 41,354 |
| ఆదిలాబాద్ | 37,192 | 39,861 |
| నిజామాబాద్ | 34,622 | 38,193 |
| కరీంనగర్ | 41,404 | 43,687 |
| వరంగల్ | 34,275 | 37,614 |
| ఖమ్మం | 46,502 | 56,110 |
| మెదక్ | 50,478 | 55,225 |
| హైదరాబాద్ | 74,752 | 86,012 |
| రంగారెడ్డి | 58,340 | 65,749 |
| నల్గొండ | 47,224 | 51,295 |
| మహబూబ్‌నగర్ | 32,827 | 40,014 |
| ఆంధ్రప్రదేశ్ | 45,007 | 51,025 |

## వైద్య ఆరోగ్య రంగాలకు బడ్జెట్ కేటాయింపులు (కోట్లలో... )

| వివరాలు | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 |
|---|---|---|---|---|---|---|---|---|
| పట్టణ ఆరోగ్య (అల్లోపతి) | 474.35 | 530.63 | 671.31 | 872.15 | 1323.54 | 1676.72 | 2,060.73 | 2,226.99 |
| ఇతర నిధులు | 32.89 | 36.69 | 45.26 | 44.73 | 47.30 | 54.20 | 85.18 | 111.13 |
| గ్రామీణ ఆరోగ్య (అల్లోపతి) | 262.85 | 251.80 | 262.35 | 538.70 | 362.46 | 396.89 | 493.88 | 662.26 |
| ఇతర నిధులు | 18.31 | 20.11 | 22.64 | 23.81 | 26.74 | 28.83 | 45.64 | 53.73 |
| వైద్య విద్య | 126.46 | 134.27 | 157.34 | 188.27 | 233.52 | 271.443 | 27.27 | 377.18 |
| ప్రజారోగ్యం | 229.15 | 258.96 | 285.32 | 303.31 | 311.80 | 329.15 | 456.58 | 551.55 |
| సాధారణ వైద్యం | 40.78 | 45.40 | 50.26 | 71.44 | 80.78 | 43.291 | 89.03 | 208.38 |
| కుటుంబ సంక్షేమం | 302.29 | 338.53 | 359.45 | 396.65 | 508.65 | 438.91 | 649.44 | 830.53 |
| మొత్తం | **1487.08** | **1616.39** | **1853.9** | **2439.06** | **2894.79** | **3239.43** | **4,307.75** | **5,021.75** |

## సంక్షేమ శాఖలకు కేటాయింపులు

| శాఖలు | 2010-11లో కేటాయింపులు (కోట్లలో) | 2012 కేటాయింపులు (కోట్లలో) |
|---|---|---|
| బీసీ సంక్షేమ శాఖ | 789 | 1067 |
| ఎస్సీ సంక్షేమ శాఖ | 338 | 696 |
| ఎస్టీ సంక్షేమ శాఖ | 135 | 250 |
| ఇబీసీ సంక్షేమ శాఖ | 300 | 325 |
| మైనార్టీ సంక్షేమ శాఖ | 210 | 250 |
| వికలాంగుల సంక్షేమ శాఖ | 007 | 008 |
| **మొత్తం** | **1,772** | **2,501** |

## అప్పుల కుప్ప పెరుగుతోందిలా...

(ప్రభుత్వ కార్పొరేషన్ల రుణాలు మినహాయించి)

| ఆర్థిక సంవత్సరం | అప్పులు(రూ.కోట్లలో) |
|---|---|
| 2003-04 | 58,770 |
| 2004-05 | 66,393 |
| 2005-06 | 70,407 |
| 2006-07 | 75,399 |
| 2007-08 | 82,478 |
| 2008-09 | 93,568 |
| 2009-10 | 1,09,342 |
| 2010-11 | 1,23,226 |
| 2011-12 | 1,41,150 |

## లోక్‌సత్తా మద్దతిచ్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులు

మార్చిలో జరగనున్న రాష్ట్ర శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాలలో తమ పార్టీ మద్దతిస్తున్న అభ్యర్థుల పేర్లను లోక్‌సత్తా విడుదల చేసింది. పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి పోటీచేస్తున్న ఎం.వి.ఎస్ శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ), శ్రీనివాసరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), జి. ఈశ్వరయ్య (కడప, అనంతపురం, కర్నూలు), ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి పి. సుబ్బారెడ్డి (కడప, అనంతపురం,కర్నూలు), వి. బాలసుబ్రమణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), ఎన్.శ్రీవర్ధన్ రెడ్డి (హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్)ని బలపరుస్తున్నామని, పార్టీ శ్రేణులు, అభిమానులు వీరికి ఓటు వేయాలని, గెలిపించేందుకు కృషి చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.వి.వి.ఎస్ వర్మ శనివారం ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు.

# ముందుచూపు లేని కేంద్ర బడ్జెట్

- డా॥ జయప్రకాష్ నారాయణ్

భారత ఆర్థికమంత్రి ప్రణబ్ ముఖర్జీ ఓ అద్భుత అవకాశాన్ని జారవిడుచుకున్నారని, సోమవారం ఆయన ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ 2011-12 గతాన్ని చూసే బడ్జెట్ తప్ప భవిష్యత్తు వైపు చూసేది కాదని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ తేల్చిచెప్పారు. ఆదాయపరిస్థితి బాగా ఉన్నప్పుడు, పన్నులు పెంచాల్సిన అవసరం లేనప్పుడు, ఎన్నికలు దరిదాపుల్లో లేనప్పుడు ఏ కోణంలో చూసినా మౌలిక మార్పులు సాధించే బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశమున్నా మంత్రి కేవలం పైపై అంశాలకు, అంకెల గారడీకి పరిమితమయ్యారన్నారు. దేశాభివృద్ధికి అత్యంత కీలకమైన వ్యవసాయాన్ని లాభసాటి చేసి గ్రామీణ ఆర్థికవ్యవస్థను పటిష్టం చేయటం, యువతకు ఉపాధి కల్పించటం, పట్టణాలకు మౌలిక వసతులు కల్పించటం, స్థానిక ప్రభుత్వాలకు నిధుల్ని, అధికారాల్ని ఇవ్వటం, విద్య, ఆరోగ్యం అందించే తీరును గణనీయంగా మెరుగుపరచటం, ఇంధన స్వావలంబన సాధించటం అనే మౌలికాంశాల గురించి ఈ బడ్జెట్‌లో ప్రస్తావనే లేదన్నారు. ఆర్థిక సంస్కరణలు ప్రారంభమై 20ఏళ్లు పూర్తయిన సందర్భంగా సమీక్ష, ఆత్మవిమర్శ ఊసే లేదన్నారు. వడ్డితాండ్ర వంటి చోట్ల పరిశ్రమలను ప్రజలు ఎందుకు తిరస్కరిస్తున్నారో, రైతులు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో, పారిశ్రామిక ఉత్పత్తి ఎందుకు తగ్గిందో పరిశీలనే లేదని జేపీ దుయ్యబట్టారు.

జేపీ మాట్లాడుతూ... తొలిసారిగా పంచవర్ష ప్రణాళిక నిధుల్ని పూర్తిగా వినియోగించుకోవటం, ద్రవ్యలోటు, రెవిన్యూలోటు తగ్గించటం, పన్ను రాయితీలు వంటి స్థూలస్థాయి అంశాల్ని దాటి లోతుగా చూస్తే దేశానికి సరైన అభివృద్ధి నమూనాను ఆవిష్కరించటంలో ఆర్థికమంత్రి విఫలమయ్యారన్నారు. వ్యవసాయం గురించి చాలాసేపు మాట్లాడినా రైతుకు, కౌలుదారునికీ ఆదాయాన్నిచ్చే నిర్దిష్ట చర్యలను మంత్రి వివరించలేకపోయారన్నారు. రైతుల్ని ముడిసరకుల్ని ఉత్పత్తి చేసే యంత్రాలుగానే చూశారుతప్ప రక్తమాంసాలున్న మనుషులుగా పరిగణించలేదన్నారు. యూరియా ధరల పెంపు వంటి చర్యలతో రైతుల వినిమయ ఖర్చు పెంచారు తప్ప వారి ఆదాయాన్ని పెంచే ఏర్పాటు చేయలేదన్నారు. గ్రామాల్లో వ్యవసాయం మీద ఆధారపడినవారి తలసరి ఆదాయం రూ.15,000 ఉంటే, పట్టణాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉన్నవారి ఆదాయం రూ.1,05,000 ఉందని తాను స్వయంగా కేంద్రప్రభుత్వంలోని పెద్దలందరి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు.

2022కల్లా 20కోట్లమంది యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యాన్ని ముందుగానే సాధిస్తామని బడ్జెట్‌లో ముఖ్యపెట్టే ప్రయత్నం కూడా చేశారని, లక్షలమంది డిగ్రీలు పొంది ఉద్యోగాలు లేక అలమటిస్తుంటే ఎక్కడ ఉపాధి ఇస్తున్నారో మంత్రికే తెలియాలని జేపీ అన్నారు. యువత నైపుణ్యాలకు రూ.500కోట్లతో ప్రత్యేక నిధి అంటే ఒక్కో యువతికి, యువకుడికి రూ.50-60 మాత్రమే కేటాయించటమని, దీంతో కోట్లమందికి ఉపాధి వస్తుందని ఎవరిని మోసం చేస్తారని ప్రశ్నించారు. 9శాతం వృద్ధి రేటు ఉన్నప్పుడే ఉద్యోగాలు లేకుంటే ఇక వృద్ధిరేటు తగ్గితే పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు.

13వ ఆర్థికసంఘం సిఫార్సు మేరకు స్థానిక ప్రభుత్వాలకు కేటాయింపులు ఇస్తామంటూనే కనీసస్థాయిలో కూడా కేటాయింపులు చేయలేదన్నారు. రాష్ట్రాలకు బదిలీ చేసే రూ. 3,50,000 కోట్లలో మూడోవంతు స్థానిక ప్రభుత్వాలకు కేటాయించినా గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రజలకు చాలా సమస్యలు పరిష్కారమై పాలన గురించి స్పష్టమైన అవగాహన ఏర్పడేదన్నారు.

పాడిందే పాట అన్నట్లు పాత జేఎన్ఎన్‌యూఆర్ఎం గురించి చెప్పటం తప్ప నగరాలలో మౌలిక వసతుల గురించి సరైన విధానాన్ని ఆవిష్కరించలేదన్నారు.

విద్యకు కేటాయింపు రూ.52,000కోట్లకు పెంచటం స్వాగతించదగ్గదే అయినా, విద్య, ఆరోగ్యానికి చేసిన కేటాయింపులు ఏ విధంగా ఖర్చవుతున్నాయి, సేవలు ఎలా అందుతున్నాయి అనే కీలకాంశాల గురించి ఒక్క మాట కూడా లేదన్నారు. కాగితం మీద లెక్కలు తప్ప కోట్లమందికి విద్య, ఆరోగ్యం అందించేందుకు కొత్త పద్ధతులు అవలంబించాలన్న స్పృహే కనిపించలేదన్నారు. సామాన్య ప్రజలకు విద్య, ఆరోగ్యం

అందితే తమకు ఓట్లు వేయరు కాబట్టి వాటిని పట్టించుకోకూడదని తీర్మానించుకున్నట్టుందన్నారు.

వెనకబడిన జిల్లాలు దేశంలో 180 ఉన్నాయని, ఒక్కోదానికి రూ.100కోట్లు కేటాయించినా కనీసం రూ.20,000 కోట్లు అవసరమని,బడ్జెట్ కేటాయింపులు ఆ దరిదాపుల్లో కూడా లేవన్నారు.

దశాబ్దాల పాటు తమ పాలనలో గ్రామాల్లో 90శాతంమందికి, పట్టణాల్లో 60శాతం మందికి తిండిలేదని అంగీకరించిన ప్రభుత్వం... వారికి ఎలుకలు, పందికొక్కులు తినే ఆహారధాన్యాల్ని అందించేందుకు ఆహారభద్రతా చట్టాన్ని తెస్తానంటోందన్నారు. వివిధ పథకాల్లో అవినీతి, లొసుగులు విపరీతంగా ఉన్నాయని అంగీకరిస్తూనే మళ్లీ అవినీతిమయంగా మారే పథకాన్ని తెస్తోందని, ఆ పేరుతో వ్యవసాయాన్ని నాశనం చేయాలని చూస్తోందని అన్నారు.

ప్రపంచ మార్కెట్లో ఇంధనం ధరలు పెరిగి, ఉత్పత్తి తగ్గటం వల్ల అత్యధికంగా నష్టపోయే దేశాల్లో భారత్ ఒకటని, కీలకమైన ఇంధన స్వావలంబనకు బయోఫ్యూయెల్స్ తయారీ గురించి ఎక్కడా బడ్జెట్‌లో వక్కాణింపు లేదన్నారు. బ్రెజిల్ 3300కోట్ల లీటర్ల పెట్రోలు బదులు సారాయి ఉత్పత్తి చేసి ప్రత్యామ్నాయంగా ప్రపంచమంతటికీ సరఫరా చేస్తోందని అన్నారు. భారత్ ఈ ప్రయత్నాన్ని కూడా చేయకపోతే ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుందని, మన రైతులకు, పారిశ్రామికవేత్తలకు, కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా బయోఫ్యూయెల్స్ తయారీని తక్షణం చేపట్టాలన్నారు. ■

## కేంద్ర బడ్జెట్ 2011-12 సమగ్రస్వరూపం

| రూపాయలు కోట్లలో.... | వాస్తవిక 2009-10 | బడ్జెట్ 2010-11 | సవరించిన 2010-11 | బడ్జెట్ 2011-12 |
|---|---|---|---|---|
| 1. రెవెన్యూ వసూళ్ళు | 5,72,811 | 6,82,212 | 7,83,833 | 7,89,892 |
| 2. పన్ను వసూళ్ళు (కేంద్రానికి నికరంగా) | 4,72,811 | 5,34,094 | 5,20,148 | 1,25,435 |
| 3. పన్నేతర రెవెన్యూ | 1,16,275 | 1,48,118 | 2,20,148 | 1,25,435 |
| 4. మూలధనం వసూళ్ళు(5+6+7)* | 4,51,676 | 4,26,537 | 4,32,743 | 4,67,837 |
| 5. రుణాల వసూళ్లు | 8,613 | 5,129 | 9,001 | 15,020 |
| 6. ఇతర వసూళ్లు | 24,581 | 40,000 | 22,744 | 40,000 |
| 7. రుణాలు, ఇతరాలు | 4,24,487 | 3,81,408 | 4,00,998 | 4,12,817 |
| 8. మొత్తం వసూళ్లు (1+4) | 10,24,487 | 11,08,749 | 12,16,576 | 12,57,729 |
| 9. ప్రణాళికేతర వ్యయం | 7,21,096 | 7,35,657 | 8,21,552 | 8,15,182 |
| 10. ప్రణాళికా వ్యయం | 6,57,925 | 6,43,599 | 7,26,749 | 7,33,558 |
| 11. వడ్డీ చెల్లింపులు | 2,13,093 | 2,48,664 | 2,40,757 | 2,67,986 |
| 12. మూలధనం ఖాతాలో | 63,171 | 92,058 | 94,803 | 82,604 |
| 13. ప్రణాళికా వ్యయం | 3,03,391 | 3,73,092 | 3,95,024 | 4,41,547 |
| 14. రెవెన్యూ ఖాతా | 2,53,884 | 3,15,125 | 3,26,928 | 3,63,604 |
| 15.మూలధనం ఖాతా | 49,507 | 57,967 | 68,096 | 77,943 |
| 16.మొత్తం వ్యయం (9+13) | 10,24,487 | 11,08,749 | 12,16,576 | 12,57,729 |
| 17.రెవెన్యూ వ్యయం (10+14) | 9,11,809 | 9,58,724 | 10,53,677 | 10,97,162 |
| 18.మూలధనంఆస్తులకల్పనకోసం వెచ్చించే గ్రాట్లు | - | 31,317 | 90,792 | 1,46,853 |
| 19.మూలధన వ్యయం (12+15) | 1,12,678 | 1,50,025 | 1,62,899 | 1,60,657 |
| 20.రెవెన్యూ లోటు (17-1) | 3,38,998 | 2,76,512 | 2,69,844 | 3,07,270 |
| జీడీపీలో రెవెన్యూ లోటు శాతం | 5.2% | 4.0% | 3.4% | 3.4% |
| 21.వాస్తవిక రెవెన్యూ లోటు (17-18)** | - | 2,45,195 | 1,79,052 | 1,60,417 |
| జీడీపీలోవాస్తవిక రెవెన్యూలోటు శాతం | - | 3.5% | 2.3% | 1.8% |
| 22. ద్రవ్యలోటు (16-1+5+6) | 4,18,482 | 3,81,408 | 4,00,998 | 4,12,817 |
| జీడీపీలో ద్రవ్యలోటు శాతం | 6.4% | 5.5% | 5.1% | 4.6% |
| 23.ప్రాథమిక లోటు (20-11) | 2,05,389 | 1,32,744 | 1,60,241 | 1,44,831 |
| జీడీపీలో ప్రాథమిక లోటు శాతం | 3.1% | 1.9% | 2.0% | 1.6% |

**నోట్స్ :** * మార్కెట్ స్థిరీకరణ పథకానికి సంబంధించిన వసూళ్లు మినహా
** మూలధన ఆస్తుల కల్పనకు ఆదేశించిన గ్రాంట్లు మినహా

# ఆర్థికరంగం: జాతీయ ఆర్థిక సర్వే ముఖ్యాంశాలు 2010-11

## జాతీయ ఆర్థిక సర్వే ముఖ్యాంశాలు

జాతీయ ఆర్థిక సర్వే ముఖ్యాంశాలు ప్రతి బడ్జెట్‌కు ముందు దేశంలో ఆర్థికాభివృద్ధిని అంచనా వేయడానికి సర్వే నిర్వహించడం జరుగుతుంది. బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ఒకటి, రెండు రోజుల ముందు ఈ ఆర్థిక సర్వేను ప్రభుత్వం విడుదల చేస్తుంది. అలాగే రాష్ట్ర బడ్జెట్ ప్రవేశానికి ముందు రాష్ట్ర ఆర్థిక సర్వే నివేదికను విడుదల చేస్తారు. ఈ సంవత్సరం విడుదల చేసిన ఆర్థిక సర్వేలలోని ముఖ్యాంశాలను ఇస్తున్నాం.

- ప్రస్తుత 2010-11 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వృద్ధిరేటు 8.6 శాతంగా ఉండొచ్చు. క్రితం సంవత్సరంలో ఇది 8 శాతంగా ఉంది.
- 2011-12లో వృద్ధిరేటు సంక్షోభం ముందున్న నాటి స్థాయిలో మళ్లీ 9 శాతాన్ని అధిగమించే అవకాశం ఉంది.
- వ్యవసాయ, తయారీ, ప్రైవేటు సర్వీసుల రంగాల్లో జోరు కొనసాగుతుండడంతో ఆర్థిక వ్యవస్థ విస్తృత స్థాయిలో వృద్ధి చెందుతోంది.
- ఎగుమతులు, పెట్టుబడులు, పొదుపు పెరుగుతుండడంతో భారత ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉన్నాయి.
- పారిశ్రామికోత్పత్తి గతేడాది ఏప్రిల్ - డిసెంబర్ మధ్య 8.6 శాతం మేర వృద్ధి చెందింది. ఎగుమతులు 29.5 శాతం పెరగ్గా, దిగుమతులు 19 శాతం వృద్ధి చెందాయి. మొత్తం మీద వాణిజ్య లోటు 82.01 బిలియన్ డాలర్లుగా నమోదైంది.
- గడిచిన అయిదేళ్లలో సామాజిక రంగాల ఖర్చు చేసిన వ్యయం దేశ జీడీపీలో 5 శాతానికి పెరిగింది.
- విదేశీ మారక ద్రవ్య నిల్వలు గత డిసెంబర్ చివరి నాటికి 297.3 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్నాయి.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు బడ్జెట్‌లో అంచనా వేసిన 5.5 శాతం కంటే తక్కువగానే 4.8 శాతానికి దిగిరానుంది. 3జీ స్పెక్ట్రమ్ వేలం ఆధారంగా ఖజానాకు భారీగా నిధులు సమకూరడమే దీనికి కారణం. క్రితం ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు ఆందోళనకర స్థాయిలో 6.3 శాతంగా నమోదైంది.
- వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) ద్వారా సమర్థమైన పన్నుల వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలి.
- భారత ఎగుమతులపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలహీన రికవరీ ప్రభావం, దేశీయంగా వినియోగం పెరుగుతుండడంతో కరెంట్ అకౌంట్ లోటు అధికం అయ్యేందుకు దారి తీస్తోంది. ఇది కూడా ఆందోళకరమైన అంశాల్లో ఒకటి.
- మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలంటే భూసేకరణ, పర్యావరణ అనుమతి నిబంధనలను క్రమబద్ధం చేయడం సహా పలు కీలక సంస్కరణలు తీసుకురావాల్సి ఉంది. వృద్ధిరేటు పరుగుకు ఇది అత్యంత కీలకం.
- మల్టీ బ్రాండ్ రిటైల్ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు (ఎఫ్‌డీఐ) లను దశలవారీగా అనుమతించాలి. ముందుగా మెట్రో నగరాలతో ప్రారంభించాలి.
- బ్యాంకింగ్, బీమా, రంగాల్లో మరిన్ని సంస్కరణల అవశ్యకత ఉంది. లైఫ్, నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల లిస్టింగ్‌కు వేర్వేరుగా నిబంధనలను రూపొందించాలి.
- ఆరోగ్యం, విద్య వంటి సామాజిక రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకోవాలి. పబ్లిక్-సోషల్-ప్రైవేట్-పార్ట్‌నర్‌షిప్ (పీఎస్‌పీపీ) విధానంలో ఈ రంగంలోని ప్రాజెక్టులను వేగవంతం చేయొచ్చు.
- మధ్య, దీర్ఘకాలంలో రెండంకెల వృద్ధిరేటు నిలదొక్కుకోవాలంటే పారిశ్రామిక రంగానికి మరో విడత విభిన్న సంస్కరణల అమలుకు పాలసీని రూపొందించాలి.
- సమ్మిళిత ఆర్థికాభివృద్ధి లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా కొత్తగా బ్యాంకింగ్ లైసెన్స్‌లు ఇవ్వాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక, వ్యాపార సంస్థలు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ) లకు పూర్తి స్థాయి బ్యాంకింగ్ కార్యకలాపాలకు అనుమతించాలి. వడ్డీ సంబంధ వైరుధ్యాలను నివారించాలంటే ఇది తప్పనిసరి.
- విద్యుత్ రంగంలో మరిన్ని సాహసోపేతమైన సంస్కరణలు

ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాలు సబ్సిడీలు, క్రాస్- సబ్సిడీలను తగ్గించడంతో పాటు టారిఫ్‌లను కూడా పెంచాలి.

- దేశంలో ఆహార, పోషకాహార భద్రతకు హామీనిచ్చేందుకు అన్ని రకాల తృణధాన్యాల ఉత్పాదకతను పెంపొందించేలా ప్రత్యేక ప్రయత్నాలు చేపట్టాలి. వర్షాభావ ప్రాంతాల్లో ముఖ్యంగా ఉత్పత్తి పెంపునకు వీలుగా పరిశోధన, పథకాలపై పెట్టుబడులు పెంచాలి. అధిక ద్రవ్యోల్బణం పరిస్థితులు చూస్తుంటే... రెండో హరిత విప్లవం రావాలి.
- ప్రస్తుతం పాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే టాప్‌లో ఉన్న భారత్ గనుక వార్షిక ఉత్పత్తి వృద్ధిని 5.5 శాతానికి పెంచకపోతే... రానున్న దశాబ్దంలో నికర దిగుమతిదారుగా మారే ప్రమాదం పొంచి ఉంది. ప్రజల కొనుగోలు శక్తి పెరగడం వల్ల పాల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఈ డిమాండ్‌కు అనుగుణంగా దేశీయ ఉత్పత్తి పెరగాలి. ■

# రాష్ట్ర ఆర్థిక సర్వే ముఖ్యాంశాలు 2010 – 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004-05 సంవత్సరం తర్వాత రాష్ట్రంలో 2010 సెప్టెంబర్ వరకు మొత్తం 50,36,641 ఇళ్లు నిర్మించినట్లు 2010-11 సంవత్సరానికి విడుదల చేసిన సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం తేలింది. 2003-04 వరకు మొత్తం 47 లక్షల ఇళ్లు తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మిస్తే 2004 -05 తర్వాత ఆరు సంవత్సరాల్లో 50,36,641 ఇళ్లు నిర్మించినట్లు గణాంకాల ద్వారా తెలుస్తుంది.

### రికార్డు స్థాయిలో పంటలు

2010-11 సంవత్సరంలో ఆహార ధాన్యాల కింద విస్తీర్ణం 78.08 లక్షల హెక్టార్లకు పెరిగింది. 2009-10 సంవత్సరంలో ఇది 66.66 లక్షల హెక్టార్లు మాత్రమే. ఆ విధంగా విస్తీర్ణం 17 శాతం పెరిగింది. 2010-11 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 22 శాతం పెరిగి 156 లక్షల టన్నుల నుంచి 189.78 లక్షల టన్నులకు చేరుతుందని అంచనా. 2010-11 ఖరీఫ్, రబీ పంట కాలంలో వరిపంట విస్తీర్ణం 34.4 లక్షల హెక్టార్ల నుంచి 45.63 లక్షల హెక్టార్లకు పెరిగింది. బియ్యం ఉత్పత్తి 108.78 లక్షల టన్నుల నుంచి 134.33 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనా. 2009-10 సంవత్సరంలో ఉద్యానవన పంటలు 19.60 లక్షల హెక్టార్లలో వేసారు. వీటి ఎగుమతి ద్వారా రూ.1721.66 కోట్ల ఆదాయం వచ్చింది. 2007 పశుగణన ప్రకారం రాష్ట్రంలో 112.23 లక్షల ఆవు సంతతి, 132.72 లక్షల గేదె సంతతి, 255.39 లక్షల గొర్రెలు, 96.26 లక్షల మేకలు, 1239.85 లక్షల కోళ్లు ఉన్నాయి. 2009-10 లో పాల ఉత్పత్తి తొమ్మిది శాతం, గుడ్ల ఉత్పత్తి 5.7 శాతం, మాంసం 12.6 శాతం పెరిగింది.

### పరిశ్రమ రంగంలో అభివృద్ధి

2009-10, 2010-11 సంవత్సరాల్లో రాష్ట్రంలో 10,728 లఘు, చిన్న మధ్యస్థాయి పరిశ్రమలు ఏర్పడ్డాయి. వీటి ద్వారా 1,81,375 మందికి ఉపాధి లభించింది. 2010-2015 సంవత్సరాలకి పారిశ్రామిక పెట్టుబడి ప్రోత్సాహక విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 113 సెజ్‌లకు అనుమతించింది. అందులో 74 సెజ్‌లకు నోటిఫికేషన్ జారీ చేసింది. 27 సెజ్‌లలో పని ప్రారంభం కావడం వల్ల 82,606 మందికి ఉపాధి లభించింది. 2009 మార్చిలో విశాఖపట్నం, కాకినాడ ప్రాంతంలో 603.58 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో పెట్రోలియం కెమికల్ అండ్ పెట్రోలియం ఇన్వెస్ట్‌మెంట్ రిజయన్‌కు అనుమతించినట్లు ఆర్థిక సర్వేక్షణలో పేర్కొన్నారు. 2007-08 నుంచి 11వ ప్రణాళిక కాలంలో రాష్ట్రం అత్యున్నత స్థాయిలో అభివృద్ధి కావడం మొదలు అయిందని, 12.02 స్థాయికి అది చేరిందని, 2010-11లో 8.89 శాతం వృద్ధి నమోదు అయిందని ఆర్థిక మాంద్యం ప్రపంచవ్యాప్తంగా ఏర్పడినప్పటికీ ఇది సాధించగలిగామని సర్వేక్షణలో పేర్కొన్నారు. 2010-11 సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి 21.5 శాతం, పరిశ్రమల నుంచి 24.7 శాతం, సర్వీసురంగం నుంచి 53.3 శాతం లభిస్తున్నది. 2010-11 సంవత్సరంలో వ్యవసాయరంగం 8.74 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది.

### పెరుగుతున్న వడ్డీ భారం

2009-10 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ భారం 10.6 శాతం పెరిగి రూ.8,057 కోట్ల నుంచి రూ.8,914 కోట్లకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వానికి 2009-10 మార్చి నాటికి 1,09,343 కోట్ల రుణభారం ఉన్నది. జిఎస్‌డిపిలో ఇది 23.01 శాతం. కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తం రుణాల్లో 13.54 శాతం, మార్కెట్ రుణాలు 47.21 శాతం ఉన్నాయి.

## 'ఉపాధ్యాయ సత్తా' ప్రధాన కార్యదర్శి సత్తిబాబు మృతి పట్ల జేపీ ప్రగాఢ సంతాపం



ఎమ్. సత్తిబాబు

లోక్‌సత్తా పార్టీ అనుబంధ ప్రజాసంఘం 'ఉపాధ్యాయ సత్తా' రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశాఖపట్నం జిల్లాలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సత్తిబాబు ఆకస్మిక మరణం పట్ల డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి స్వగృహంలో నిద్రలోనే మృతిచెందారు.

'ఉపాధ్యాయునికి గౌరవం-విద్యార్థికి భవిష్యత్తు-సమాజానికి ప్రగతి' లక్ష్యాలతో 2010 ఏప్రిల్‌లో ప్రారంభమైన ఉపాధ్యాయ సత్తాను విస్తృత పరిచేందుకు అతితక్కువ సమయంలోనే సత్తిబాబు నిర్మాణాత్మక కృషి చేశారని జేపీ అన్నారు. ఆ కృషిని ఆయన సహచరులు కొనసాగించాలని, విద్యను రాజకీయానికి కేంద్రబిందువు చేసేందుకు లోక్‌సత్తా చేస్తున్న పోరాటాన్ని పెద్దఎత్తున ముందుకు తీసుకెళ్లాలన్నారు. సత్తిబాబు కుటుంబసభ్యులకు పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తోం దని, వారికి ఎప్పుడూ అండగా నిలుస్తామని జేపీ పేర్కొన్నారు.

**ఉపాధ్యాయ సత్తా రాష్ట్ర కార్యవర్గం సంతాపం**

సాంప్రదాయ రాజకీయ పార్టీల అనుబంధ సంఘాల్లాగా కేవలం సొంత డిమాండ్ల సాధనకోసం రోడ్డెక్కకుండా ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే నిర్దిష్ట ఎజెండాతో పనిచేస్తున్న ఉపాధ్యాయ సత్తా రాష్ట్రవ్యాప్తంగా వేళ్లూనుకుంటున్న తరుణంలో సత్తిబాబు మరణించటం బాధాకరమని, ఆయన మృతికి రాష్ట్ర కార్యవర్గం ప్రగాఢ సంతాపం తెలియచేస్తోందని ఉపాధ్యాయ సత్తా కార్యక్రమాల సమన్వయకర్త జి. రాజారెడ్డి, సంఘం అధ్యక్షుడు ఎస్. బాలకిషన్ రావు మరో ప్రకటనలో తెలిపారు.

## అరుదైన మహిళానేత ఝాన్సీ జేపీ నివాళి



బీజేపీ నేత వనం ఝాన్సీ అకాల మరణం పట్ల లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి, వార్డు స్థాయి నుంచి స్వశక్తితో ఎదిగిన అరుదైన మహిళానేత ఝాన్సీ అన్నారు. మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాలలోకి రావాలని, ఝాన్సీలా క్రమశిక్షణతో, ప్రజాస్వామ్య విలువలతో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. లోక్‌సత్తా ఆధ్వర్యంలో జరిగిన మద్యనియంత్రణ పోరాటంలో ఆమె ఎంతో సహకారాన్ని అందించారని గుర్తుచేసుకుంటూ, ప్రజాసంక్షేమం కోసం పార్టీలకతీతంగా పనిచేసే ఆమె చొరవ ఆదర్శప్రాయమన్నారు. ఝాన్సీ కుటుంబసభ్యులకు, బీజేపీలోని ఆమె సహచరులకు జేపీ ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉంచిన ఝాన్సీ భౌతికకాయాన్ని లోక్‌సత్తా, మహిళాసత్తా నేతలు కటారి శ్రీనివాసరావు, కె. గీతామూర్తి, పద్మజారాణి, గజానని, మధురాదేవి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

SERVE ALL BEINGS AS SERVICE TO GOD
IPS
VIJAYAWADA
IDEAL
25 SILVER JUBILEE YEAR 2010 - 2011
☎ 2521032
PUBLIC SCHOOL
ENGLISH MEDIUM - Recognised by Govt. of A.P.
KRISHNALANKA VIJAYAWADA - 520 013.



ముళ్ళపూడి వెంకటరమణ

# బుడుగు వెంకట రమణ ఇక లేరు

బుడుగు వెంకటరమణ గా ఆయన అందరికీ సుపరిచితులు వ్యంగ్యం, హాస్యం ఆయనసొంతం. తెలుగు సాహిత్యంలో ఆయనదొక ప్రత్యేక స్థానం. ఆయన స్పృశించని సాహిత్య రంగం అంటూ ఏదీలేదు. కథలు, నవలలు, బాలసాహిత్యం సినిమాసంభాషణలు అన్నింటా చెయ్యితిరిగిన రచయిత వెంకటరమణ కథలు, బాపు బొమ్మలు, బాపుదర్శకత్వం వెంకటరమణ మాటలు ఇలా బాపు-వెంకటరమణలు ఒకరులేకుండా మరొకరులేరు. కాని ఇప్పుడు వెంకటరమణ లేని బాపు మిగిలారు. అలాగే తెలుగు సాహిత్యం కూడా వెంకటరమణ లేని లోటుతో ఒంటరిదైంది. ముళ్లపూడి వెంకటరమణ ఫిబ్రవరి 24న మద్రాసులో మరణించారు.

ఆరుద్ర రాసిన కూనలమ్మని గుర్తుకు తెచ్చుకుందాం..

**హాస్యమందున అఋణ**
**అందే వేసిన కరుణ**
**బుడుగు వెంకటరమణ**
**ఓ కూనలమ్మ**

### జీవితం

ముళ్ళపూడి వెంకటరమణ 1931 జూన్ 28న ధవళేశ్వరంలో జన్మించాడు. ఇతని అసలు పేరు ముళ్ళపూడి వెంకటరావు. తండ్రి సింహాచలం గోదావరి ఆనకట్ట ఆఫీసులో పని చేసేవాడు. వారి పూర్వీకులు బరంపురంకు చెందినవారు.

### ముళ్ళపూడి వెంకటరమణ రచనలలో ప్రసిద్ధమైనవి కొన్ని

- బుడుగు - చిన్న పిల్లల భాష, మనస్తత్వం, అల్లరి గురించి హాస్య ప్రధానమైన బొమ్మలతో కూడిన రచన
- ఋణానందలహరి (అప్పుల అప్పారావు - అప్పుల ప్రహసనం
- విక్రమార్కుని మార్కు సింహాసనం - సినీ మాయాలోక చిత్ర విచిత్రం
- గిరీశం లెక్చర్లు - సినిమాలపై సెటైర్లు
- రాజకీయ బేతాళ పంచవింశతి - రాజకీయ చదరంగం గురించి
- ఇద్దరమ్మాయిలు ముగ్గురబ్బాయిల ప్రేమాయణం అయితే ముళ్ళపూడి రచనలు పుస్తకాల రూపంగా కాక చెదురుమదురుగా పత్రికలలో వచ్చినవి ఎక్కువ. అవే కాక సినిమా కథలు, సంభాషణలు ఉండనే ఉన్నాయి. ప్రస్తుతం ముళ్ళపూడి సాహిత్యాన్ని విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు 8 సంపుటాలుగా ప్రచురించారు.

**ఇంకా..**

- ఇద్దరు మిత్రులు (వెండితెర నవల)
- తిరుప్పావై దివ్య (ప్రబంధం మేలుపలుకుల మేలుకొలుపులు)
- రమణీయ భాగవత కథలు
- రామాయణం (ముళ్ళపూడి, బాపు)
- శ్రీకృష్ణ లీలలు



**సినిమా కథ, మాటలు**

- సాక్షి
- పంచదార చిలక
- ముత్యాల ముగ్గు
- గోరంత దీపం
- మనవూరి పాండవులు
- రాజాధిరాజు
- పెళ్ళి పుస్తకం
- మిస్టర్ పెళ్ళాం
- రాధాగోపాలం

### డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ నివాళి

తెలుగునాట ఆబాలగోపాలాన్ని అర్ధశతాబ్దం పాటు ఆరోగ్యకరమైన రచనలతో అలరించిన కొద్దిమంది రచయితల్లో ముళ్లపూడి వెంకటరమణ ఒకరని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ నివాళులర్పించారు.

ఆహ్లాదకరమైన హాస్యంతో సమాజంలోని కృత్రిమత్వాన్ని, మనుషుల మనస్తత్వాల్లోని వికారాల్ని సరిచేసేందుకు వెంకటరమణ సృజనాత్మక రచనలు చేశారని, పాత్రల్ని సృష్టించారని జేపీ గుర్తుచేశారు. ఆ సహజత్వం వల్లే ఆయన రచించిన సినిమాలు ప్రకృతి దృశ్యాల మధ్య సాగుతూ ప్రేక్షకుల్ని రంజింపచేశాయని, బాపుతో ఆయన స్నేహం నిస్వార్థంగా సాగి తెలుగు సినీరంగాన్ని సుసంపన్నం చేసిందన్నారు. వెంకటరమణ 'బుడుగు' నేటికీ పెద్దబాలశిక్షలాగా విదేశాల్లోని తెలుగువారు కూడా భద్రపరచుకునే పుస్తకంగా నిలిచిఉందన్నారు.

వెంకటరమణ కుటుంబసభ్యులకు, బాపు, ఇతర సహచరులకు, అభిమానులకు జయప్రకాష్ నారాయణ్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.

వ్యవసాయ రంగం

# ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ లేకుండా వ్యవసాయ ఉత్పత్తుల "ఈ" వ్యాపారమా?

రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా అమ్ముకోడానికి వీలుగా ఈ వ్యాపారానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగ్గ మంచి పరిణామం.

ఈ ప్రతిపాదన మొట్టమొదటసారి చేసింది. లోక్‌సత్తా పార్టీ. రైతులకు అందుబాటులో ప్రతి గ్రామంలోనూ ఒక "అగ్రిక్లినిక్" ఏర్పాటు చెయ్యాలని, అది ఒక సమగ్రమైన రైతు సేవాకేంద్రంగా వుండాలని లోక్‌సత్తా ప్రతి పాదించింది. పంటల సరళి, మార్కెట్ల ధోరణి, వ్యవసాయ విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందించడంతోపాటుగా ఎరువులు పురుగుమందులు నేరుగా కొనుగోలు చేసుకోడానికి ఆహార ఉత్పత్తులను ఎక్కడైనా నేరుగా అమ్ముకోడానికి ఈ కేంద్రాలలో సౌకర్యాలు వుండాలని ప్రతిపాదించింది. అందుచేత రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యాపారానికి చేస్తున్న ఏర్పాట్లను సమగ్రంగా చెయ్యాలని డిమాండ్ చేస్తున్నది.

## ఆంక్షలు తొలగించకుండా ఈ వ్యాపారమా

ఆహారధాన్యాల ఉత్పత్తుల మీద ఆంక్షల మీద ఆంక్షలు విధించి ఈ వ్యాపారం సాగిస్తామనడం విడ్డూరంగా వుంది. ప్రస్తుతం రాష్ట్రంలోపలే అమ్ముకోడానికి వీలులేదు. రాష్ట్రం బైట అమ్ముకొనే దారిలేదు అంతర్జాతీయ మార్కెట్లలో స్వేచ్ఛగా అమ్ముకునే వీలులేదు ఇక ఈ వ్యాపారం ఎక్కడ చేసుకుంటారు. అందుచేత తక్షణం ఆహార ఉత్పత్తుల మీద వున్న ఆంక్షల్ని ముందుగా తొలగించండి. దేశీయంగా, అంతర్జాతీయంగా ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛనివ్వండి. అప్పుడు ఈ వ్యాపారం రైతులకు ఉపయోగపడుతుంది. లేకపోతే ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేస్తాననట్టుగా ప్రభుత్వం చర్య హాస్యాస్పదంగా మిగిలిపోతుంది.

## వ్యవసాయోత్పత్తులకు ఈ - వర్తకం

రాష్ట్రంలోని వ్యాపారులు, వ్యాపార సంస్థలు, రైతులు ఈ – వర్తకం నిర్వహించుకోవడానికి అనుమతించే ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ప్రసుతం అమల్లో ఉన్న మార్కెట్ల చట్టప్రకారం ఈ – వర్తకం చేయడానికి వీల్లేదు. దీంతో సంబంధిత చట్టంలో సవరణకు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సోమవారం మంత్రిమండలి సమావేశం జరిగింది. పాస్‌పుస్తకాలపై ఫిర్యాదులను ఆర్డీవోలు సుమోటోగా స్వీకరించి, వారికి తనిఖీ అధికారం కల్పించేందుకు మంత్రిమండలి అనుమతించింది. ఇందుకోసం సంబంధిత చట్టం సవరణకు ఆమోదం తెలిపింది. ఇంకా పలు అంశాలపై మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.

## రైతులకు ప్రయోజనమే

ప్రస్తుత విధానంలో రైతులు మార్కెట్లకు తమ సరుకులను తెచ్చి విక్రయిస్తున్నారు. అక్కడ పరిమిత స్థాయిలో ఉన్న వ్యాపారులు వేలంలో పాల్గొని సరుకును కొనుగోలు చేస్తున్నారు. రైతులు సొంత ధరను నిర్ణయించుకోవడానికి వీల్లేదు. జాతీయ స్థాయి మార్కెట్లలో రైతులకు ప్రవేశం లేదు. ఇందుకు భిన్నంగా ఈ– వర్తకంలో తమకు నచ్చిన ధరకు విక్రయించుకునే అవకాశం రైతులకు కలుగుతుంది. మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతులకు బేరమాడే శక్తి పెరుగుతుంది. మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ విధానం అమల్లో ఉంది. ఈ – వర్తకం విధానంలో స్పాట్ ఎక్స్ఛేంజీని ఏర్పాటు చేస్తారు. రైతులు, వర్తకులు, కార్పొరేట్ సంస్థలు, ప్రాసెసర్లు, దిగుమతిదార్లు ఇందులో పేర్లు నమోదు చేసుకోవాలి. రైతులు తమ అమ్మకం ధరను పేర్కొంటారు. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం వల్ల వీలైనంత మెరుగైన ధర రావడానికి వీలవుతుంది. నాణ్యత ధ్రువీకరణ, సరుకుల నిల్వ వంటి సౌకర్యాలను కూడా స్పాట్ ఎక్స్చేంజి సమకూరుస్తుంది. ఉదాహరణకు ఎక్స్ఛేంజి సమకూరుస్తుంది. ఉదాహరణకు ఎక్స్ఛేంజిలో పేరు నమోదు చేసుకున్న రామయ్య అనే రైతు తన వద్ద 50 బస్తాల ధాన్యం ఉంటే దాన్ని ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెడతారు. ఎక్స్ఛేంజిలో పేర్లు నమోదు చేసుకున్న వ్యాపారులు తమ కొనుగోలు ధరను పేర్కొంటారు. వ్యాపారులు పేర్కొన్న ధరల్లో తనకు నచ్చిన దానికి రామయ్య ఆమోదం తెలుపుతారు. ధాన్యాన్ని స్పాట్ ఎక్స్ఛేంజికి తరలించాక, సదరు వ్యాపారి అక్కడి నుంచి దాన్ని తీసుకెళతారు. రామయ్యకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ఆయన ఖాతాలో జమ చేస్తారు. ■

మహిళావేదిక

# 2011 మార్చి 8

# అంతర్జాతీయ మహిళాదినోత్సవం - శతవార్షికోత్సవాలు

అంతర్జాతీయ మహిళా ఉద్యమానికి 100 ఏళ్ల పై బడిన చరిత్ర వుంది. శ్రామిక మహిళల సమాన హక్కుల కోసం ప్రారంభమైన ఉద్యమం క్రమేణా వివక్ష లేని సమాజం కోసం, ఓటు హక్కు కోసం, పాలనాధికారంలో భాగస్వామ్యం కోసం, మహిళా సాధికారత ఉద్యమంగా రూపుదిద్దుకుని ప్రపంచవ్యాపిత ఉద్యమంగా విస్తరించింది.

20 శతాబ్దపు తొలిసంవత్సరంలోనే అంతర్జాతీయ మహిళా ఉద్యమానికి బీజాలు పడ్డాయి.

1908లోనే శ్రామిక మహిళల వివక్షమీద తీవ్రమైన అసంతృప్తి రగులుకొంది. అణిచివేతకూ, అసమానతలకీ వ్యతిరేకంగా మహిళలు గళం విప్పడం ప్రారంభించారు. 1909లో అమెరికాలోని సోషలిస్టు పార్టీ పిలుపుమేరకు వివిధ పట్టణాలలో ఫిబ్రవరి 28న ప్రదర్శనలు చేశారు. దాదాపు 15000 మంది న్యూయార్క్ పట్టణంలో కదం తొక్కారు. 1913 వరకు అమెరికాలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి చివరి ఆదివారం నాడు జాతీయ మహిళాదినంగా పాటిస్తూ వచ్చారు.

1910లో కోపెన్‌హెగెన్‌లో అంతర్జాతీయ సోషలిస్ట్ ఇంటర్ నేషనల్ సమావేశం జరిగింది. క్లారాజట్కిన్ నేతృత్వంలో మహిళా ప్రతినిధులు అంతర్జాతీయ మహిళాదినం పాటించాలని నిర్ణయించారు. కాని నిర్దిష్టంగా తేదీని ప్రకటించలేదు. మహిళల హక్కుల కోసం - ఓటింగ్ హక్కు కోసం నినదించాలని తీర్మానించారు. 17 దేశాలకు చెందిన 100 మంది మహిళా ప్రతినిధులు దీనికి మద్దుత్తు పలికారు. ఇలా అంతర్జాతీయ మహిళా ఉద్యమం రూపుదిద్దుకుంది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- పుట్ల హేమలత

నిన్నటిదాకా
అణిచివేయబడ్డాను
ఇవాళ నేను
అంతర్జాతీయమయ్యాను
నేను మానవిని!
నన్ను నేను కనుగొన్న కొత్త దీవిని
నేనొక కొత్త దీపాన్ని
నేనొక కొత్త రూపాన్ని
నేనిప్పుడు కొత్త మహిళని
ఆరని జ్వాలను

(hemalathaputla.blogspot.com సౌజన్యంతో...)

1911లో కోపెన్‌హెగెన్ తీర్మానాన్ని అనుసరించి మార్చి19న అంతర్జాతీయ మహిళాదినోత్సవాలు ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విడ్జర్‌లాండ్ తదితర దేశాలలో నిర్వహించారు. ఇలా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆరంభం అయింది. దాదాపు 10 లక్షల మంది ఈ ప్రదర్శనలలో పాలుపంచుకున్నారు. పనిహక్కు - ఓటు హక్కు - పాలనలో భాగస్వామ్య హక్కు, వివక్ష తొలగింపు అన్నీ అంశాలు నినాదాలయ్యాయి.

1913-14 సంవత్సరాలలో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభకాలంలో శాంతి కోసం మహిళా ఉద్యమం సాగింది. 1917లో రష్యాలో మహిళలు ఈ ఉద్యమాన్ని తీవ్రరూపంలో సాగించారు. యుద్ధంలో దాదాపు 20 లక్షల మంది సైనికులు మరణించడంతో "బ్రెడ్ అండ్ లేస్" కోసం ఫిబ్రవరి చివరి ఆదివారం 23వ తేదీన మహిళాదినోత్సవంగా నిర్వహిస్తూ నాటి నుండి సమ్మెను ప్రారంభించారు.

రష్యాలో అనుసరిస్తున్న జూలియన్ కాలెండర్ ప్రకారం అది ఫిబ్రవరి 23 కాని అనేక ఇతర దేశాలు అనుసరిస్తున్న గ్రిగేరియన్ కాలెండర్ ప్రకారం అది మార్చి8. ఇలా మార్చి 8 తర్వాత అంతర్జాతీయ మహిళాదినంగా రూపాంతరం చెందింది.

1911లో అది సోషలిస్ట్ ఇంటర్‌నేషనల్‌లో భాగంగా ప్రారంభమైన మహిళాఉద్యమం పార్టీలకు ప్రాంతాలకు, దేశాలకు వ్యవస్థలకూ అతీతంగా అంతర్జాతీయ ఉద్యమంగా దిగింది. 1975లో ఐక్యరాజ్యసమితి మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళాదినంగా ప్రకటించింది. వివక్షలేని సమాజం కోసం- మహిళా సాధికారత కోసం సాగుతున్న ఈ ప్రజాస్వామిక ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలి. ఈ పోరాటం కేవలం మహిళలదే కాదు - అందరిదీ. ■

# జేపీపై దాడి.. రాష్ట్రంలో వెల్లువెత్తిన నిరసన

**నిజామాబాద్**

**జేపీ పై దాడికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం**

**కామారెడ్డి :** అసెంబ్లీలో లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్ పై జరిగిన దాడికి నిరసనగా పార్టీశ్రేణులు కామారెడ్డి పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద అసెంబ్లీ రౌడీల పేరిట దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. ప్రణాళికా బద్ధంగా జె.పి.పై దాడి జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ తాహెర్‌మాలిక్, అర్.వేదశ్రీ, గణేష్, నరహరి, పి.శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**మెదక్**

**జేపీ పై దాడి అప్రజాస్వామికం**

**సిద్దిపేట :** లోక్‌సత్తా అధినేత పై అసెంబ్లీ ఆవరణలో జరిగిన దాడిని ఖండిస్తూ లోక్‌సత్తా నాయకులు సిద్దిపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేతలు నగేష్, శ్రీనివాస్, మహేష్, శరత్, శంకరమ్మ బైఠాయించారు. తుమ్మనపల్లి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమన్నారు. జేపీపై దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

**లోక్‌సత్తా నేతలపై టీఆర్ఎస్ దాడి....**

రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ లోక్‌సత్తా నేతలు చపట్టిన నిరసనను తెరాస నాయకులు అడ్డుకొని వారిపై దాడి చేశారు. మెదక్ జిల్లా సిద్దిపేటలో లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ సహా మరికొందరు నేతలపై తెరాస శ్రేణులు దాడికి దిగడంతో ఉద్రిక్తత తలెత్తింది. లోక్‌సత్తా నేతలపై తెరాస కార్యకర్తలు తొలుత ఖాళీ కొబ్బరి బొండాలు విసిరారు. తర్వాత కర్రలతో శ్రీనివాస్‌తో సహా మరో నలుగురిపై దాడికి దగారు. పోలీసులు తెరాస శ్రేణులను నిలువరించే యత్నం చేసినా ఫలితం లేకపోయింది. లోక్‌సత్తా నేతల ఫర్యాదు మేరకు డాల్ఫిన్ మురళి, కృష్ణ, మరో ఇద్దరి పై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు కేపీహెచ్‌బీ లో లోక్‌సత్తా నాయకులు చేపట్టిన నిరసనను తెరాస నాయకులు అడ్డుకొని లోక్‌సత్తా కార్యకర్తలపై కోడిగుడ్లు, రాళ్ళ తో దాడి చేశారు.

**అనంతపురం**

**గూండాల్లా వ్యవహరించారు**

**అనంతపురం :** తెరాస ప్రజాప్రతినిధులు లోక్‌సత్తా అధ్యక్షుడు జేపి దాడికి నిరసనగా జిల్లా నాయకులు ర్యాలీ, రాస్తారోకో, దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లోక్‌సత్తాపార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ మాట్లాడుతూ.. జయప్రకాష్ నారాయణ్ పై తెరాస నాయకుల దాడిని ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అప్రజాస్వామికంగా వ్యవహరించిన నాయకులను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జేపీ సూచనల మేరకు ప్రజాస్వామ్య హక్కుల సంరక్షణదినంగా పాటించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వన్నూరప్ప, రాయల్ కొండయ్య, నాగరాజు, సత్యనారాయణ, నిజాం, నాగేంద్ర, మహిళాసత్తా అధ్యక్షురాలు సరస్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఇది ప్రజాస్వామ్యంపై దాడి**

**రాయదుర్గం :** శాసనసభ సమావేశాలలో ప్రజల సమస్యలపై తమ వాణిని వినిపిస్తారనుకున్న తెరాస నేతలు జయప్రకాష్ నారాయణ్‌పై మూకుమ్మడిగా దాడి చేయడం విచారకరమన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా లోక్‌సత్తా పార్టీ తాలూకా అధ్యక్షులు బాబు తీవ్రంగా పరిగణించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన రచ్చకు కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. రాజ్యాంగ

## గళం విప్పిన పౌర సమాజం

ఉల్లంఘనకు పాల్పడి, అప్రజాస్వామికంగా ప్రవర్తించిన తెరాస ఎమ్మెల్యేలపై తీవ్రంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**పశ్చిమగోదావరి**

**లోక్‌సత్తా పార్టీ నిరసన ప్రదర్శన**

**భీమవరం :** లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ పై దాడికి నిరసనగా పార్టీ కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ అల్లూరి సీతారామరాజు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఆవరణలో ఒక ఎమ్మెల్యేపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ అన్నారు. దాడికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనీ, కఠినంగా శిక్షించాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి దంతులూరి విజయ బంగారురాజు, ఎన్. భాస్కరరావు, రిటైర్డ్ డిఎస్‌పి వేగేశ్న సీతారామరాజు, డాక్టర్ రామకృష్ణం రాజు, డాక్టర్ వేణుగోపాలరాజు, పిల్లి శైలజ, జవ్వాది సత్తిబాబు, వాసా పార్వతీశం తదితరులు పాల్గొన్నారు.

**జేపీపై దాడికి లోక్‌సత్తా నిరసన**

**పెంటపాడు :** జయప్రకాష్ నారాయణ్ పై దాడికి నిరసనగా తాడేపల్లిగూడెం లోక్‌సత్తాపార్టీ ఆధ్వర్యంలో మునిసిపల్ ఆఫీస్ నుంచి తాలూకా ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ..జేపీపై దాడి చేసిన టీఆర్ఎస్ నాయకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**ప్రజాస్వామ్యానికే గడ్డు రోజులు**

**నరసాపురం :** ఐఎఎస్ ఉద్యోగాన్ని వదులుకుని, జనం బాధలను కొంతైనా తన ద్వారా తీర్చగలనేమోనని ప్రజాస్వామ్యంపై నమ్మకంతో రాజకీయాల్లోకి వచ్చిన ఉత్తమ పౌరున్ని కొట్టడం భ్రష్టుపట్టిన, కుళ్ళిన రాజకీయ వ్యవస్థకు నిదర్శనమని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని నియోజకవర్గ కన్వీనర్ శిరిగినీడి నాగభూషణం అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యవాదులకు సిగ్గుపడేలా చేసిందన్నారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో జరగడం గర్హనీయమన్నారు. ఈసందర్భంగా గాంధీ సెంటర్‌లో బాపుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మల్లుల వెంకటేశ్వరరావు, నల్లం సూర్యచంద్రరావు, యర్రమిల్లి లలితాదేవి, నల్లం మల్లిక్, ఎం.తాతాజీ, ఉమాశంకర్ పాల్గొన్నారు.

**జేపీపై దాడి అమానుషం**

**తణుకు :** లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ పై

# జేపీపై దాడి..

# రాష్ట్రంలో వెల్లువెత్తిన నిరసన

దాడికి నిరసనగా లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర నాయకురాలు మనోరమ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మనోరమ మాట్లాడుతూ.. భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వి.సుబ్బలక్ష్మి, డాక్టర్ వంక రామదాసు, జె.శ్యామ్ సుందర్, ఎ.రాఘవేంద్ర, డి.నరసింహారావు, ఎం.రాజశేఖర్, ఏడీఎల్ కిరణ్మయి, సీహెచ్.బెల్లంకొండ శ్రీనివాసు పాల్గొన్నారు.

**జేపీపై దాడికి ఖండన**

**చింతలపూడి :** లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ పై టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాడి చేసి కొట్టడాన్ని నియోజకవర్గ లోక్‌సత్తా కన్వీనర్ అర్నేపల్లి అప్పారావు తీవ్రంగా ఖండించారు. ఎవరిపైనైనా దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధమని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**జేపీపై దాడి చేసిన వారిని శిక్షించాలి**

**ఏలూరు :** లోక్‌సత్తా అధ్యక్షులు జేపీ పై దాడి పై నిరసనగా లోక్‌సత్తా నగరశాఖ తీవ్రంగా ఖండించింది. నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక పాత బస్టాండు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

# స్పందించిన విద్యార్థిలోకం

# జేపీపై దాడి.. రాష్ట్రంలో వెల్లువెత్తిన నిరసన

లోక్‌సత్తా నగర అధ్యక్షులు వి.భరద్వాజ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి చర్యలు సిగ్గుచేటన్నారు. అసెంబ్లీ పాయింట్ వద్ద టిఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగానే దాడి చేశారన్నారు. అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ కార్యదర్శి ఆర్. సుందరరావు, నగర ఇన్‌చార్జి చుక్క భీమేశ్వరరావు, కో ఆర్డినేటర్ సదాశివరావు, తులసి, జి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

**జేపీ పై దాడి అమానుషం**

**కాకినాడ :** లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు జేపీపై దాడికి వ్యతిరేకంగా లోక్‌సత్తా నగర శాఖ సభ్యులు మరియు మండపేట, పెద్దాపురం. జగ్గయ్యపేట, శాఖల సభ్యులు ఆధ్వర్యంలో స్థానిక నగరశాఖ కార్యాలయము నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దౌర్జన్యకారులపై చట్టప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు వై.డి. రామారావు, ఆలూరి విజయలక్ష్మి, పాలడగు సుబ్రమణ్యం, నగరశాఖ అధ్యక్షులు నెక్కంటి శ్రీనివాస్, లోక్‌సత్తా జిల్లా ఉపాధ్యక్షుడు యల్లా ప్రగడ కామేష్ బాబు, పాతూరి రాధాకృష్ణారావు, మహిళా సత్తా అధ్యక్షురాలు లీలా సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం**

**జేపీపై దాడికి లోక్‌సత్తా నిరసన**

**మయూరి కూడలి :** నైతిక విలువల పరిరక్షణే ధ్యేయంగా ప్రజాస్వామ్య విలువలు పెరిగే దిశగా తన జీవితాన్ని ఫణంగా పెట్టిన లోక్‌సత్తా అధినేత, ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ్‌పై అసెంబ్లీ ఆవరణలో దాడి జరగడం, రాష్ట్ర రాజకీయాలలో బ్లాక్‌డేగా పరిగణించాలని లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. అసెంబ్లీని రణరంగంగా మార్చి జేపీపై దాడి చేయడం అత్యంత దారుణమని అన్నారు. ఈ దాడిపై ప్రజాస్వామ్యవాదులు స్పందించాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు ఐ.అనంతలక్ష్మీ, ఎమ్. సుభద్రాదేవి, ఎల్.ఆర్. శివరామారావు, బి. వేణుగోపాల్, పరమేష్, పి. విరమణ, కె. దయానంద్, సూర్యారావు, వర్మ, నాగరాజు, ఎర్రిబాబు, భాస్కర్ పాల్గొన్నారు.

**జేపీపై దాడి గర్హనీయం**

**జామి :** లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జేపీపై జరిగిన దాడిని మండల లోక్‌సత్తా పార్టీ తీవ్రంగా ఖండించింది. రాజ్యాంగపరంగా కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను హరించే విధంగా తెరాస శాసనసభ్యులు ప్రవర్తించి ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చారన్నారు. దాడిని ఖండించిన వారిలో మండల లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు మిడతాన అప్పారావు, జిల్లా లోక్‌సత్తా పార్టీ లీగల్ సెల్ సభ్యులు మంతిన అప్పారావు ఉన్నారు.

**గుంటూరు**

**జేపీపై దాడి హేయం**

**బ్రాడీపేట :** జేపీ పై దాడి హేయమైన చర్య అని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి అన్నారు. శాసనసభలో ప్రసంగిస్తున్న తమ పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ్ పై తెరాస నేతల దాడికి నిరసనగా శంకర్‌విలాస్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్, కో కన్వీనర్ అరవింద్, మహిళాసత్తా కార్యదర్శి దుర్గాదేవి, పద్మారాణి, చందు హనుమాయమ్మ, యువసత్తా నాయకులు శ్రీనాధరెడ్డి, రాజు, రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

# మద్దత్తునిచ్చిన రాజకీయ పక్షాలు

# జేపీపై దాడి.. రాష్ట్రంలో వెల్లువెత్తిన నిరసన

**కడప**

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**కడప :** లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ్ పై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. జేపీపై దాడిని ఖండిస్తూ స్థానిక ఏడురోడ్ల కూడలి వద్ద దుండుగుల దిష్టిబొమ్మను దహనం చేశారు. సమాజం తలదించుకునే విధంగా తెలంగాణ శాసనసభ్యులు, వ్యవహరించడం దారుణమని అన్నారు. జేపీపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవరాయుడు, విజయమ్మ, జ్యోతిరాణి, విజయలక్ష్మి, జయమ్మ, నజీమున్నీసాలున్నారు.

**జేపీపై దాడికి నిరసనగా మానవహారం**

**బద్వేలు :** జేపీపై అసెంబ్లీలో జరిగిన దాడిని నిరసిస్తూ పురపాలికలో ప్రజాస్వామ్యవాదులు, లోక్‌సత్తా నాయకులు, విద్యార్థులు ర్యాలీ జరిపారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. లోక్‌సత్తా పార్టీ నాయకులు సుభాష్, శ్రీనివాస్, వెంకటేశ్వరరాజు, చంద్రబాబునాయుడు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

**తెరాస నాయకులను అరెస్టు చేయాలి**

**రాయచోటి :** జేపీపై దాడి చేసిన తెరాస నాయకులను అరెస్టు చేయాలని స్థానిక లోక్‌సత్తా నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి ఉమేష్‌చంద్ర సర్కిల్‌లో దహనం చేశారు. తెరాస నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉపతహశీల్దారు రమణకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఈ. నాగేశ్వరరావు, రమేష్, బాలరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం**

**జేపీపై దాడికి లోక్‌సత్తా పార్టీ ఖండన**

**గాంధీచౌక్ :** లోక్‌సత్తాపార్టీ అధ్యక్షుడు పై అసెంబ్లీలో జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పార్టీ జిల్లా లోక్‌సత్తా అధ్యక్షుడు జూపెల్లి సత్యనారాయణ కోరారు. దాడికి నిరసనగా ఖమ్మంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ప్రతి పౌరుడికి సమాజంలో భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవిమారుత్, జిల్లా అధికార ప్రతినిధి సామినేని రాఘవులు, లింగేశ్వరరావు, పుల్లారావు, భద్రూనాయక్, ఆంజనేయులు, రాంరెడ్డి, విద్యార్థిసత్తా, యువసత్తా, సర్వజన సత్తా నాయకులు పాల్గొన్నారు.

**కృష్ణా**

**నిందితులపై కఠిన చర్య తీసుకోవాలి**

**గన్నవరం :** లోక్‌సత్తా అధినేత పై దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ లోక్‌సత్తా నాయకులు గన్నవరం తహసీల్దారు ఆర్.శివరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జేపీపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. దాడికి కొందరు శాసనసభ్యులు కారణమని, అవే నిజమైతే వారిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం.విజయ్‌కుమార్, ఏఎం.మణి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**జేపీపై దాడి అమానుషం**

**మాచవరం :** అసెంబ్లీ ఆవరణలో జేపీపై దాడి అమానుషమని, దాడికి పాల్పడ్డవారిని కఠినంగా శిక్షించాలని లోక్‌సత్తాపార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ అధ్యక్షుడని కూడా చూడకుండా గూండాల్లా ప్రవర్తించిన తెరాస ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కామినేని పట్టాభిరామయ్య, అర్బన్ జిల్లా అధ్యక్షుడు

## చేయి కలిపిన ప్రజాసంఘాలు

రాజేంద్ర ప్రసాద్, లోక్‌సత్తా జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్, వి.రాజమణి, వంగర నాగమణి, యువసత్తా శివకుమార్, మహిళాసత్తా ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, వి.శ్రీదేవి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

**ఇది ఆటవిక ఆచారం : లోక్‌సత్తా**

**ఆళ్ళగడ్డ :**అసెంబ్లీలో జేపీపై దాడి చేయటం ఆటవిక ఆచారమని ఆళ్ళగడ్డ ఇన్‌ఛార్జి రుద్దిరెడ్డి రాధాకృష్ణ అన్నారు. ప్రజాసమస్యలపై నిత్యం పోరాడుతున్న జేపీపై  తెరాస నాయకులు దాడి చేయడం అమానషమన్నారు. ప్రజాస్వామ్యంలో గూండాలకు, రౌడీలకు చోటు లేకుండా  చేయాలన్నారు.

**ప్రకాశం**

**జేపీపై దాడికి నిరసనగా లోక్‌సత్తా ర్యాలీ**

**ఒంగోలు :** లోక్‌సత్తా అధినేత పై తెరాస నాయకులు చేసిన దాడికి నిరసనగా లోక్‌సత్తాపార్టీ నాయకులు పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. నాయకులు దాడిని తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జేపీపై భౌతికదాడికి దిగి ప్రజాస్వామ్యాన్ని అవమానపరచిన తెరాస నాయకులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం నాయకురాలు నారాయణం రాధాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నకుమారి, జిల్లా ఉపాధ్యక్షులు అహ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం - ఇచ్ఛాపురం**

ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతున్న లోక్‌సత్తా పార్టీ అధినేత పై దాడికి నిరసనగా లోక్‌సత్తాపార్టీ జిల్లా కార్యదర్శి దక్కత కృష్ణమూర్తి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తెన్నెటి తెజేశ్వరశర్మ తదితరులు కలసి ఇచ్ఛాపురం బస్టాండు వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రుక్మాంగధరావు, దినేష్, కె.సి.పూరి, విద్యార్థులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం**

**కార్పొరేషన్ :** . ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా మాట్లాడేహక్కు అందరికీ ఉందని ఈ విధంగా దాడి చేయడం దారుణమని పార్టీప్రతినిధులు జీవీఎంసీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవీ. సురేష్‌కుమార్, బీహార్‌లాల్, వేణుగోపాల్, సీఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

**పాతవూరు :** లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్‌పై అసెంబ్లీ ప్రాంగణంలో దాడి చేయడాన్ని హేయమైన చర్య అని లోక్‌సత్తా నాయకులు అన్నారు. ఈ దాడికి నిరసనగా పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

**గుంటూరు జిల్లా - నరసరావుపేట :** లోక్‌సత్తా అధినేత జేపీపై దాడికి నిరసనగా లోక్‌సత్తా, మహిళాసత్తా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అసెంబ్లీలో జేపీపై దాడి చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడి ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చ అన్నారు. జేపీపై భౌతికదాడులకు పాల్పడ్డవారిపైన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తా, మహిళాసత్తా నాయకులు సీ.సత్యనరాయణ, మాకినేని హరిబాబు, ఈదర గోపిచంద్, కె.లలిత కుమారి, జి.నిర్మలా బోస్, ఈవీఎం.స్వామి, కె.పేరిరెడ్డి, కె.ఆర్.ప్రసన్న కుమార్, పూజల హనుమంతరావు, నరసంహారావు, చలమయ్య, రామారావు, భాస్కర్, పోతురాజు, కె.పి.రామారావు, ఆళ్ళ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జేపీపై దాడి హేయమైన చర్య**

**చిలకలూరిపేట :** జేపీపై దాడిని ఖండిస్తూ లోక్‌సత్తా ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. సమావేశంలో లోక్‌సత్తాపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భానుప్రసాద్ మాట్లాడుతూ.. అసెంబ్లీ లో ఒక ప్రజాప్రతినిధి,పార్టీ అధ్యక్షుడు అయిన జేపీపై దాడి జరగడం సభ్యసమాజం తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. జేపీపై తెరాస చేసిన బౌతిక దాడులను ప్రజాస్వామ్యవాదులంతా ముక్త కంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఓ.నారాయణ, రాధాకృష్ణ, లోక్‌సత్తాపార్టీ పట్టణ ఇన్‌చార్జ్ షేక్ జబ్బార్, బెల్లంకొండ వీరాంజనేయులు, కె.జ్యోతిరత్నం బాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాదు - మొఘల్‌పురా**

అసెంబ్లీ ఆవరణలో జేపీపై జరిగిన దాడిపై లోక్‌సత్తా చార్మినార్ ఇన్‌ఛార్జి షకీలం వెంకటరమణ గుప్త, కార్యకర్తలు సత్యనారాయణ, మహ్మద్ యూసూఫ్, పద్మాపతి తదితరులు తీవ్రంగా ఖండించారు. ఇతరపార్టీల నేతలపై దాడులకు పాల్పడితే తెలంగాణ వస్తుందనుకుంటే అది తెరాస పొరపాటని పేర్కొన్నారు.

**తిరుపతి**

చట్టసభల్లో సహజ ప్రజాస్వామ్యవాదులను భయభ్రాంతులకు గురిచేస్తూ త్యాగధనుల త్యాగాలను నిర్వీర్యం చేస్తున్నారని లోక్‌సత్తాపార్టీ తిరుపతి నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సిద్ధయ్యనాయుడు ఆరోపించారు. స్థానిక గాంధీ విగ్రహానికి నల్లగుడ్డ కట్టి తన నిరసనను తెలిపారు.

**గమనిక : రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో జరిగిన నిరసన ప్రదర్శనలు, సభలు, సమావేశాల వార్తలను స్థలాభావం వల్ల అన్నింటిని ప్రచురించలేకపోతున్నాం.**




హైదరాబాద్ ప్రజాస్వామ్య శిక్షణాకేంద్రంలో ఫిబ్రవరి 16, 17 తేదీలలో జరిగిన
గ్రామీణ యువజన నాయకత్వ శిక్షణ శిబిరంలో పాల్గొన్న
నిజామాబాద్ జిల్లా బాన్సువాడ యువత





అనంతపురం జిల్లా రాయదుర్గంలో ఇళ్ళ మధ్య దుర్గంధం వెదజల్లుతున్న సామూహిక మరుగుదొడ్లను
తొలగించి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతూ మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా
కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2010-12



జేపీ పై దాడిని ఖండిస్తూ చిత్తూరులో ప్రజా నిరసన







To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

## Lok Satta Times

H.No. 5-10-180/A&A1,
Band Lanes, Hill Fort Road,
Hyderabad- 500 004.

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad